ఎండలు మండుతున్నాయ్..
వాహనాలు జాగ్రత్త!

-ఇంజిన్‌లో మంటలతో కాలిపోతున్న కార్లు,బైక్‌లు
-తగిన చర్యలు తీసుకోకపోతే తీవ్ర నష్టాలు తప్పవు
-వాహనాల పట్ల కనీస జాగ్రత్తలు అవసరం

హైదరాబాద్, మార్చి 6,ప్రభాతవార్త: భానుడు రోజురోజుకూ మరింత ఉగ్రరూపం దాల్చుతున్నాడు. జనం ఎండ నుంచి రక్షణ కోసం అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జీవితంలో భాగమైన వాహనాలను మాత్రం అంతగా పటించుకోవడం లేదు. ముఖ్యంగా వర్షాకాలంలో రక్షణ లేకుంటే తడిసి తుప్పుపడతాయి. ఎండాకాలంలోనూ సమస్యలు తలెత్తుతాయి. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఆర్థిక నష్టాలతోపాటు ప్రమాదాలకు గురయ్యేఅవకాశం ఉటుంది. ఇటీవల రోడ్లపై వాహనాలు తగలబడుతుండటం, ఈఘటనలు వరుసగా చోటు చేసుకుంటన్న ఈనేపథ్యంలో వేసవిలో వాహనదారుల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం.

పెట్రోల్ ఆపివేయాలి..

ద్విచక్ర వాహనాన్ని నిలిపినప్పుడు తప్పనిసరిగా పెట్రోల్ ఆఫ్ చేయాలి. లేకపోతే పెట్రోల్ ఓవర్ ఫ్లో అవుతుంది. ఇంజన్ నుంచి బయటకు లీకైతే కొద్ది దూరం వెళ్ళాక ఇంజన్ వేడికి మంటలు వచ్చే ప్రమాదం కూడా లేకపోలేదు. ఓవర్ ఫ్లో అయితే అందులో ఆయిల్ పూర్తిగా ఆవిరయ్యే వరకు బండి స్టార్ట్ కాదు. పెట్రోల్ బంకుల్లో ఎండాకాలం ఫుల్‌ట్యాంక్ పెట్రోల్ పోయించకూడదు. చాలావరకు ఆవిరైపోతుంది. అవసరం మేర పెట్రోల్ పోయించుకోవటం మంచిది.

విశ్రాంతి అవసరమే..

ఎండలో కాస్త తిరిగొస్తే ఏ చెట్టు నీడనో,ఇంట్లోనో కాస్త విశ్రాంతి తీసుకుంటాం. బండికి కూడా విశ్రాంతి అవసరమే. సాధారణ రోజుల్లో కన్నా వేసవిలో ఇంజన్ వేడెక్కుతుంది. ఈసమయంలో ప్రతి 30కి.మీలకు ఒకసారి బండిని ఆపి ప్రయానిస్తే మేలు. కనీసం అయిదు నిమిషాలు ఆపి తిరిగి ప్రయాణం చేస్తే మంచిది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలవరకు ద్విచక్రవాహనాలపై ప్రయాణించకపోవడమే మేలు. హెల్మెంట్ వాడితే ఎండనుంచి కూడా రక్షణ లభిస్తుంది.

టైర్లు ట్యూబ్‌లు చెక్ చేసుకోవాలి..

తీవ్రమైన ఎండలో ప్రయానిస్తుంటే వేడివల్ల ట్యూబ్ పలిగిపోయే ప్రమాదం ఉంది. వాహనం వేగంలో ఉంటే తీవ్రగాయాలపాలయ్యే అవకాశం ఉంటుంది. ఎక్కువ పంక్చర్లు అయిన ట్యూబ్‌లను తొలగించకపోతే మళ్ళీమళ్లీ గాలిపోతుంది.కాబట్టి కొత్త ట్యూబ్‌లు వేసుకోవడం అవసరం. ఎండల వల్ల టైర్లలోనూ గాలి తగ్గే అవకాశం ఉటుంది. ఎప్పటికప్పుడు గాలిని చూసుకోవాలి.

ఎండలో నిలిపితే ఎన్నో నష్టాలు..

ద్విచక్రవాహనాలు కార్లను మండే ఎండలో నిలపకూడదు. వీలైనంత వరకు నీడలోనే నిల పాలి. వాహనంపై రక్షణగా ఏదైనా కప్పాలి. లేదంటే వాహనం వేడెక్కడంతోపాటు రంగుపోయే ప్రమాదం ఉంటుంది. ద్విచక్రవాహనాలు పక్క స్టాండ్ చేసి నిలిపితే..సూర్యకిరణాలు బండికి ఒకవైపు తగలటం వల్ల రంగు ఒకవైపు వెలిసిపోతుంది. మరోవైపు రంగు అలానే ఉంటుంది. ద్విచక్ర వాహనాన్ని ఎండలో నిలిపితే మళ్లీ దానిపై కూర్చోవడం కష్టమే.

ఇలా చేస్తే మంచింది...

దూర ప్రాంతాలకు ప్రయాణించాల్సి ఉంటే ఉదయం ఎండకరాకముందే వెళ్ళాలి లేదా సాయంత్రం అయిదుగంటల తర్వాత బయలుదేరితే మంచింది.ఉష్ణోగ్రత 42దాటితే కార్ల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే రేడియేటర్ ఏసీలలో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గ్యాస్ కిట్‌ద్వారా నడిచే వాహనాల్లో అయితే కిట్‌పై తెల్లని వస్త్రం లేదా గోనెసంచి కప్పటం ఉత్తమం. గ్యాస్ లీకేజీ ఉంటే వేసవిలో మరింత జాగ్రత్తగా ఉండాలి. కార్లలో కూలెంట్ స్థాయిని సరిచూసుకోవాలి. లేదుంటే రేడియేటర్ చుట్టుపక్కల వ్యర్థాలు ఉంటే మంటలు వచ్చి వహనాలు కాలిపోయే ప్రమాదముంది.

కనీస జాగ్రత్తలు తప్పనిసరి..

వేసవిలో వాహనచోదకులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచింది. కార్లలో వైరింగ్ లోపాలు వల్లనే ఎండవేడిమికి నిప్పురాజేసుకుని చెలరేగి కాలిపోతున్న సంఘటనలు ఇటీవల చాలాచూశాం. వాహనం ఇంజన్ స్థాయి మంచి వేడి పెరిగేలా నడపటం కూడా ఇందుకు దారి తీస్తుంది. వేసవిలో ద్విచక్రవాహనాలు 50.కి.మీ వేగానికి మించకుండా..కార్లయితే 100కి.మీ వేగం లోపలే ఉండేలా నడపటం ఉత్తమం.



హైదరాబాద్ వార్త

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొన్నం ప్రభాకర్

-చాచా నెహ్రూ పార్క్‌లో లైబ్రరీ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఈ వ్యర్థాల సేకరణ కేంద్రాల ప్రారంభం



మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కును అందజేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్.

మెహిదీపట్నం, మార్చి 6, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆరోగ్య తెలంగాణనే మన ముందున్న లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీ.సీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం మసాబ్ ట్యాంక్ లోని చాచా నెహ్రూ పార్క్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాజ్య సభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్ మూరి వెంకట్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.విక్రణ్ణన్ లతో కలసి నూతన లైబ్రరీ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఈ వ్యర్థాల సేకరణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రూ.35 కోట్ల రూపాయల సున్నా వడ్డీ లేని రుణాల చెక్కును అందించిన అనంతరం ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉందని, సంఘాల సభ్యులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...సి.ఎం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం 99 రోజుల పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ గ్రామాలు, వార్డుల నుండి రాజధాని వరకు కార్యక్రమాలను చేపడుతుందని వివరించారు. చాచా నెహ్రూ పార్క్‌లో ముందుగా ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 12 వేల గ్రామాల్లో, వార్డుల్లో, మున్సిపాలిటీ లలో కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మన ఇళ్లలో ఉండే పాత టీవీ లు, పాత ఫ్రిడ్జిలు, కంప్యూటర్, ల్యాప్ టాప్ లు పాడైపోయిన వాటిని అక్కడే ఉంచడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని అట్టి వస్తువులను ఈ వ్యర్థాల సేకరణ సెంటర్ కి తెచ్చి రీసైక్లింగ్ అందించాలని సూచించారు. ఇక్కడ 15 వందల చదరపు గజాల స్థలంలో ఏర్పాటు చేసుకున్న లైబ్రరీ స్థానిక ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, పుస్తకాలు డొనేట్ చేయడానికి ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేయటం అభినందన నియమన్నారు. పట్టణంలో మహిళా సంఘాల సభ్యుల సంఖ్య తక్కువ ఉందని, ప్రతి మహిళలు ఎక్కువగా సంఘంలో చేరాలని కోరారు. మహిళల సంక్షేమానికి ఉచిత బస్సు ప్రయాణం ఒక చరిత్ర సృష్టించడంతోపాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రేషన్ కార్డులు మహిళల పేరు మీద ఇస్తున్నామనీ సందర్భంగా గుర్తు చేశారు. ఐకేపీ, మహిళా సంఘాల తరుపున బస్సులు ఆర్టీసీలో నడుస్తుండడంతో పాటు బస్సులకు మహిళలను యజమానులను చేయడం జరిగిందనన్నారు. ప్రభుత్వం ఇస్తున్న వడ్డీ లేని రుణాలు పొంది ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని సూచించారు. సెట్విన్ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని..అర్హులైన మహిళలకు కుట్టు మిషన్ లను అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో మహిళలు కీలక పాత్ర పోషిస్తూ చురుకుగా పాల్గొనాలని, విద్యా, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరి శుభ్రత ఇలా అన్ని స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు చేపట్టనున్న కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

8న 'ఇస్కాన్ సైబరాబాద్ 'కు భూమిపూజ

-ఆలయ అధ్యక్షుడు శ్రీరామదాస వెల్లడి

కరపత్రం ఆవిష్కరిస్తున్న శ్రీరామదాస, సిద్ధ బలరాందాస్, వెంకటదాస్, కృష్ణస్మరణ్‌దాస్, గోపారాజు శ్రీనివాస్,అరవింద్, సిద్దేశ్ తదితరులు

హైదరాబాద్, మార్చి 6,ప్రభాతవార్త: ఈనెల 8న (ఆదివారం) నల్లగండ్ల గోపన్‌పల్లిలోని రంగనాథ స్వామి ఆలయ పక్కన "ఇస్కాన్ సైబరాబాద్"కు భూమి పూజ నిర్వహించనున్నట్లు ఆయల అధ్యక్షులు శ్రీరామదాస తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 8గంటలకు ఈకార్యక్రమం జరుగుతుందని దీనికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌లతోపాటు ఇస్కాన్ ప్రతినిధులు, ప్రభుత్వ, పోలీస్ ఉన్నతాధికారులు హాజరవుతారన్నారు. ఈ ఆలయం సమాజం మొత్తానికి మేలు చేకూర్చే వేద సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చేయబడుతుందన్నారు. అవసరమైన వారికి భోజనం పంపిణీ చేయడానికి మెగా అన్నదాన వంటశాల, యువతకు విలువల ఆధారిత విద్య, నైపుణ్య అభివృద్ధి కోర్సులు, గోశాలలో గోవుల సంరక్షణ, ఆధ్యాత్మిక జ్ఞాన ప్రసారం కుటుంబాలకు వేద జీవన విధానంలో మార్గదర్శనం అందించబడుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఉన్నతమైన జీవిత లక్ష్యం, ఆధ్యాత్మిక ఆనందం కలిగించే పవిత్ర స్థలంగా ఇది నిలుస్తుందన్నారు. అలాగే ఇక్కడ అదనంగా రాధా కృష్ణ ,అష్టసఖి మందిరాలు ఏర్పాటు చేయబడతాయని ఇవి భక్తి, ఆధ్యాత్మిక ఉత్తేజానికి పవిత్ర స్థలాలుగా సేవలందిస్తాయని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో సిద్దబలరాందాస్, వెంకటదాస్,కృష్ణ స్మరన్‌దాస్, గోపరాజు శ్రీనివాస్, అరవింద్, సిద్దేశ్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి మహిళ మృతి
-చికిత్స పొందుతున్న కూతురు

పేట్ బషీరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త ఓ మహిళ భర్తతో గొడవ పడి తన కూతురికి పురుగుల మందు తాపించి, తాను తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జీడిమెట్ల పరిధిలో నివసించే బురని మౌనిక (29), బురని భాను తేజ దంపతులు తేదీ 04.03.2026 నాడు ఒక పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగి మాట మాట పెరిగింది. దీంతో మౌనిక తీవ్ర మస్తాపానికి గురై, తాను పురుగుల మందు తాగి, వారి 7 సంవత్సరాల కూతురు హాసినికి కూడా తాగించి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడింది. వెంటనే ఆమె భర్త భాను తేజ తల్లి కూతురు ఇద్దరిని చికిత్స నిమిత్తం సుచిత్రలోని రాష్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేసాడు. మౌనిక చికిత్స పొందుతూ శుక్రవారం మరణించినట్లు హాస్పిటల్ వైద్యులు ధ్రువీకరించారు. వారి కూతురు హాసినికి చికిత్స ఇంకా కొనసాగుతున్నట్టు తెలిపారు. దీనిపై పెట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీర్ బాటిల్‌లో చేప పిల్ల ఆకారంలో నాచు

బీరును చూపిస్తున్న వినియోగదారుడు

నాచారం మార్చి 6 ప్రభాతవార్త : మల్లాపూర్‌లో బీర్ బాటిల్‌లో చేప పిల్ల ఆకారంలో నాచు (ఫంగస్) కనిపించడం కలకలం రేపింది. ఎండ వేడిమిని తట్టుకోలేక శుక్రవారం చల్లని బీర్ తాగేందుకు బాటిల్‌ను తెరిచిన ఓ మందుబాబు అందులో చేప పిల్ల ఆకారం కనిపించడంతో షాక్‌కు గురయ్యాడు. మల్లాపూర్ ఉండే బగ్గా వైన్స్ లో కొనుగోలు చేసిన బీర్ బాటిల్‌ను తెరిచిన తర్వాత అందులో చేప పిల్ల ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ విషయం తెలిసి స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు.ఈ ఘటనపై స్పందించిన స్థానికులు, వినియోగదారులు ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్ళు, రెస్టారెంట్లలో నిర్వహిస్తున్నట్లే ఎక్సైజ్ శాఖ కూడా డిస్టిలరీలు, బాట్లింగ్ యూనిట్లలో కఠిన తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల భద్రత కోసం నాణ్యత నియంత్రణను కట్టుదిట్టం చేయాలని వారు కోరుతున్నారు.

ఇఫ్తార్ విందులో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ

సికింద్రాబాద్, మార్చి 6 ప్రభాతవార్త: ఏఐఎంఐఎం సికింద్రాబాద్ ఇంఛార్జ్ పఠాన్ రషీద్ ఖాన్ నేతృత్వంలో చిలకలగూడ బడేమసీదు ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్‌విందులో ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో హాజరైన ముస్లిం సోదరులకు పండ్లు పంపిణీ చేసి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. రంజాన్ మాసంలో చేసే ఉపవాసదీక్షల వలన ఎంతో పవిత్రత చేకూరుతుందని, మానసిక, శారీరక ఆరోగ్యంతోపాటు దైవభక్తిని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌సీ రియాజుల్‌హసన్‌అఫండీ, పలువురు మత పెద్దలు, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు, స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి బ్రహ్మకుమారీస్‌లో పేలిన బెలూన్
-నలుగురికి గాయాలు

బ్రహ్మకుమారీస్ ఆవరణలో పేలిన గ్యాస్ బెలూన్

గచ్చిబౌలి, మార్చి 6 ప్రభాతవార్త హోళీ వేడుకల కోసం ఓ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గ్యాస్ బెలూన్‌ను నిర్లక్ష్యంగా వదిలివేయడంతో ఆది ఎగురుకుంటూ వెళ్లి పక్కనే ఉన్న బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక కేంద్రంలో పడి పేలిపోవడంతో నలుగురికి గాయాలయ్యాయి. కాలిన గాయాలతో ఉన్న ఒకరి పరిస్థితి విషయంగా ఉంది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన హోళీ వేడుకల్లో భాగంగా ప్రచారం కోసం ఓ గ్యాస్‌తో నింపిన భారీ బెలూన్‌ను ఏర్పాటు చేశారు. వేడుకల అనంతరం బెలూన్‌ను తొలగించకుండా నిర్లక్ష్యంగా వదిలివేయడంతో హీలియం గ్యాస్‌తో నింపిన బెలూన్ శుక్రవా రం గాలికి ఎగురుకుంటూ వెళ్లి కొద్ది దూరంలో ఉన్న బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవి ద్యాలయం శాంతిసరోవర్ ఆధ్యాత్మిక ప్రాంగణంలో పడింది. తమ ఆవరణలో పడిన బెలూన్‌ను తొలగించేందుకు అక్కడ సేవలందిస్తున్న వాలంటీర్లు ప్రసాద్, క్రిష్ణ, శ్రీను, సురేందర్‌లు ప్రయత్నించారు. ఈ క్రమంలో బెలూన్ ఒక్కసారిగా పేలిపోయి మంటలు చెలరేగాయి. మంటల కారణంగా సంఘటనా స్థలిలో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వారిని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరిలో ప్రసాద్‌కు 50 శాతం కాలిన గాయాలు కాగా, క ృష్ణ, సురేందర్, శ్రీనులు 30 శాతం గాయాలతో ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయాలు ఎక్కువగా ఉన్న ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు బ్రహ్మకుమారీస్‌కు చేరుకొని విచారణ చేపట్టారు. సంధ్య కన్వెన్షన్‌లో రాహుల్ అనే ఆర్గనైజర్ నిర్వహించిన రంగదేశీ హోళీ వేడుకల్లో బెలూన్‌ను ఏర్పాటు చేసి, నిర్లక్ష్యంగా వదిలివేసినట్లు గుర్తించిన పోలీసులు నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రగతి ప్రణాళిక-99 రోజుల యాక్షన్ ప్లాన్

ఫస్ట్‌డే 36.82 మెట్రిక్ టన్నుల వ్యర్థాల తొలగింపు : ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, చిత్రంలో అదనపు కమిషనర్ రఘుప్రసాద్, చీఫ్ ఇంజినీర్ అశోక్ రెడ్డి తదితరులు

హైదరాబాద్,మార్చి 6,ప్రభాతవార్త మల్కాజిగిరి నగరపాలక సంస్థ (ఎంఎంసి)లో శుక్రవారం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులతో కలిసి కమిషనర్ కార్యాలయాన్ని పూర్తిగా పరిశీలించి కార్యాలయ పరిసరాల్లో ఉపయోగించని సామగ్రి, ఉపయోగంలో లేని వాహనాలు, పాతబడిన సామగ్రిని, అనవసర వస్తువులను వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పరిపాలనా వ్యవస్థ సక్రమంగా నడవాలంటే సామగ్రి నిర్వహణ క్రమబద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ పరిధిలోని అన్ని కార్యాలయాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టి మొత్తం 36.82 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను తొలగించడం జరిగిందన్నారు. శుభ్రమైన కార్యాలయ పరిసరాలు బాధ్యతాయుతమైన పరిపాలనకు ప్రతిబింబంగా ఉండటమే కాకుండా, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కమిషనర్ హితువు పలికారు.మార్పు మనతోనే మొదలు కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎంసి అదనపు కమిషనర్స్ (సానిటేషన్) రఘుప్రసాద్,చీఫ్ ఇంజినీర్ అశోక్ రెడ్డి, (అడ్మిన్) వేణుగోపాల్, చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, జాయింట్ కమిషనర్ (హెల్త్ లీగల్) మోహన్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ – అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

"మన మల్కాజిగిరి-స్వచ్ఛ మల్కాజిగిరి"...
14 మంది మాజీ సైనికులతో పర్యవేక్షణ

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా "మన మల్కాజిగిరి – మంచి మల్కాజిగిరి – స్వచ్ఛ మల్కాజిగిరి" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సైనికులను స్వచ్ఛత పర్యవేక్షణ కోసం నియమించారు. ఎంఎంసీ పరిధిలోని 3 జోన్లు, 14 సర్కిళ్లు, 74 వార్డుల్లో ఈ స్వచ్ఛ మాజీ సైనికులు పనిచేయనున్నారు. ప్రతి మాజీ సైనికుడు తనకు కేటాయించిన సర్కిల్‌లో స్వచ్ఛ ఆటో ట్రాలీల పనితీరును పర్యవేక్షించడం, అలాగే చెత్త పేరుకుపోయే గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్‌లను తొలగించేందుకు చర్యలు తీసుకోవడం వారి బాధ్యతగా ఉంటుందని ఎంఎంసీ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వివరించారు. స్వచ్ఛ ఈఎస్‌ఎంలతో సమావేశమై వారికి బాధ్యతలను వివరించారు. కొత్త చర్యలు చేపట్టే ముందు ప్రస్తుత పరిస్థితులను పూర్తిగా అర్థం చేసుకోవాలని సూచించారు. జోనల్ కమిషనర్లు హేమంత్ పాటిల్, రాధికా గుప్తా, పారిశుద్ధ్య అధనపు కమిషనర్ రఘుప్రసాద్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పారిశుద్ధ్య అధనపు కమిషనర్ రఘుప్రసాద్ మాట్లాడుతూ ఈ స్వచ్ఛ ఈఎస్‌ఎం కార్యక్రమం ద్వారా మల్కాజిగిరి మరింత పరిశుభ్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్వచ్ఛ ఈఎస్‌ఎంలు డ్రైవర్లు, నివాస సంక్షేమ సంఘాలు, స్థానిక సమాజ సంస్థలతో కలిసి పనిచేస్తూ పరిశుభ్రతపై అవగాహన పెంచనున్నారు. మొత్తం 14 మంది మాజీ సైనికులను కమిషనర్‌కు పరిచయం చేయగా, వారు సంబంధిత డిప్యూటీ కమిషనర్లను కలిసి తమ పనిని ప్రారంభించనున్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ కన్సల్టెంట్ మేజర్ శివకిరణ్ మాట్లాడుతూ ఎంఎంసి పరిధిలో ఉన్న సుమారు 1300 స్వచ్ఛ ఆటో ట్రాలీలను ఆధారిత 'భువన్ జియో పోర్టల్' ద్వారా ట్రాక్ చేయనున్నట్లు చెప్పారు. ఈ పోర్టల్‌ను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ అందిస్తోంది. దీని ద్వారా సర్కిల్,వార్డు స్థాయిలో అందుబాటు స్థితిని రియల్ టైమ్‌లో పర్యవేక్షించవచ్చు. ప్రజా భాగస్వామ్యాన్ని పెంచేందుకు స్వచ్ఛ ఈఎస్‌ఎంల సంప్రదింపు నంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మల్కాజిగిరిని మరింత పరిశుభ్రంగా, శుభ్రతకు ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో అనేక మార్పులు

-ఇంటింటి చెత్తసేకరణ వందశాతం జరిగేలా చర్యలు
-జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్

రాజేంద్రనగర్‌లో పర్యటిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అడిషనల్ కమిషనర్ రవికిరణ్, జెడ్‌సి మకరందు తదితరులు

హైదరాబాద్, మార్చి 6,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంతో అనేక సానుకూల మార్పులు రానున్నాయని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు.అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ విభాగాల సహకారంతో చేపట్టనున్న ఈ కార్యక్రమంతో నగర ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని ఆయన తెలిపారు. 99 రోజుల ఈకార్యక్రమం శుక్రవారం ప్రారంభమైన నేపథ్యంలోశుక్రవారం రాజేంద్ర నగర్ జోన్ అత్తాపూర్ సర్కిల్ లోని నిర్మాణంలో ఉన్న శాస్త్రీపురం ఆర్ఒబిసీక్షేత్ర స్థాయిలో కమిషనర్ పరిశీలించారు. పురోగతిని పరిశీలించిన ఆయ అప్రోచ్ రోడ్డు, పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రారంభాని కి సిద్ధం చేయాలన్నారు.ఆవెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు తీరును, ఇంటింటా చెత్త సేకరణ ప్రక్రియను పరిశీలించారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ తప్పకుండా చేయాలని స్వచ్ఛ ఆటోల డ్రైవర్లకు సూచించారు. అలాగే రోడ్లపై ఎక్కడ చెత్త కనపడవద్దని ఆదేశించారు. అనంతరం కమిషనర్‌కొత్వాల్‌గూడ వద్ద ఎకో హిల్ పార్క్ సీఎం ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో గ్రేటర్ హైదరాబాద్ నగరంలో చెత్త సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.నగరంలో 100 శాతం ఇంటింటా చెత్త సేకరణ జరిగేలా చూస్తామన్నారు. గార్బేజి వలన రెబల్ పాయింట్లపై ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్నట్లు కమిషనర్ తెలిపారు. గార్బేజ్ పాయింట్లు చెత్త ఉన్నట్లు గుర్తిస్తే ప్రతి ఉదయం 9 గంటల లోపే దానిని ప్రాసెసింగ్ యూనిట్‌కి తరలించేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో ఒక్క పారిశుద్ధం పై మాత్రమే కాకుండా జీహెచ్‌ఎంసీకి చెందిన అన్ని విభాగాల కలెక్టివ్ గా పార్కుల అభివృద్ధి, లేక్స్ క్లీనింగ్, స్వయం సహాయక సంఘాల బలోపేతం, టౌన్ ప్లానింగ్, ఆస్తి పన్నుల చెల్లింపులు, రోడ్డు భద్రతా చర్యలు వంటి అంశాలకు ప్రాధాన్యమిస్తామని కమిషనర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాలను ఈ కార్యక్రమంలో క్రియాశీలక భాగస్వామ్యం చేస్తామన్నారు.క్షేత్ర పరిశీలనలో కమిషనర్ వెంట రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మందా మకరందు, అదనపు కమిషనర్ రవి కిరణ్ , డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తదితరులు ఉన్నారు.

హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బండి రమేష్

కమిషనర్ శ్రీజనకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 6, ప్రభాతవార్త

సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజనను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం హైటెక్స్ లోని అమె కార్యాలయంలో కలిశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కెపిహెచ్‌బి కాలనీ రోడ్ నెంబర్ వన్ హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 8న జరగనున్న భారీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెకు పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. స్థానిక సమస్యలను ప్రస్తావించి పరిష్కరించాల్సిందిగా కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం శ్రీరంగం, గాలి బాలాజీ, తూము వేణు, శేరి సతీష్ రెడ్డి, సాదు ప్రతాప్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కృష్ణ రాజ్ పుత్, రంగమోహన్, మస్తాన్ రెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

పిల్లల ఎదుగుదల ఆకాంక్షించే టివి.స్వామి చిన్నారి కథలు

-శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్

చిన్నారి కథలు ఆవిష్కరించిన కొలకలూరి ఇనాక్, ఓలేటి, విహారి, సుధామ, రఘురామ్, టి.వి.స్వామి తదితర అతిథులు

రవీంద్రభారతి, మార్చి 6 ప్రభాతవార్త :

పిల్లలను ఎట్లా పైకితేవాలో, ఏంచేస్తే గొప్పవారవుతారో అదంతా చేసి వారిని గొప్పవారిగా చూడాలన్న జీవనవిధానం, సాహిత్యతత్వమున్న రచయిత తిరుమల వెంకటస్వామి (టి.వి.స్వామి) పిల్లలు అభివృద్ధిలోకి రావాలన్న ఆకాంక్ష తన చిన్నారి కథలు రచనలో ప్రస్ఫుటమవుతుందన్నారు. కవిగా, వచన రచయితగా, అన్నింటికిమించి విద్యార్థులకు పాఠంచెప్పే మాతృస్వభావముందన్నారు. అందన్నీ తనపిల్లలనుకుని వారికి జీవిత సారాంశం చెప్పాలన్న ఉబలాటం, ఆరాటంతో ఉండే వ్యక్తి వెంకటస్వామి అన్నారు. ఎప్పుడూ నీతిబోధే చేసేవారని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ ఆత్మీయ అతిథులు విహారి, సుధామ, రఘుశ్రీ, పొత్తూరి సుబ్బారావు, సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి ప్రముఖ రచయిత, వ్యాసకర్త, కవి, ఉపన్యాసకర్త తిరుమల వెంకటస్వామి రచించిన చిన్నారి కథలు పుస్తకాన్ని ఆవిష్కరించి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత డా. అయినాల మల్లేశ్వరరావుకు తొలిప్రతిని అందజేసి అంకితోత్సవం కావించారు.

అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ

సాయిబాబానగర్‌లో అంగన్వాడీ ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫామ్‌లను అందజేస్తున్న ఐసీడీఎస్ మహిళాభివృద్ధి శిశుసంక్షేమశాఖ అధికారులు.

యూసుఫ్‌గూడ, మార్చి 6, ప్రభాతవార్త :

బోరబండ సాయిబాబానగర్‌లోని అంగన్వాడీ ప్రీ స్కూల్‌లో చిన్నారులకు ఐసీడీఎస్ మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. పౌష్టిక ఆహారంతో పాటు యూనిఫామ్‌ను అందజేయటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు రమేష్‌నాయక్, చైర్మన్ మధుసూదన్, జాయింట్ సెక్రటరీ పరుశురామ్, నవీన్‌నాయక్, అంగన్‌వాడీ టీచర్ నీతు సురేఖ, వెంకటరత్నమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో పర్యటించిన ప్రధాని మోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీ

చాంద్రాయణగుట్ట సోనా భయ్యా నివాసంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో భారత ప్రధాని నరేంద్రమోది సోదరుడు ప్రహ్లాద్‌మోది

చాంద్రాయణగుట్ట, మార్చి 6, ప్రభాతవార్త : భారత ప్రధాన మంత్రి నరేంద్రమోది సోదరుడు, అఖిల భారత చౌక ధరల దుకాణం డీలర్ల సమాఖ్య ఉపాధ్యక్షులు ప్రహ్లాద్‌మోది శుక్రవారం పాతబస్తీలో పర్యటించారు. సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి జ్యోతిధర్ సింగ్ (సోనా భయ్యా), కుమార్తె సోనాల్‌మోది, అల్లుడు విరాగ్‌మోది, స్నేహితుడు హకుమ్‌సాహు, సుయాష్ రాథోడ్, విశాల్ సింగ్, ప్రదీప్ పాండే, ప్రవీణ్ సింగ్ తదితరులతో కలిసి చారిత్రక చార్మినార్ చెంతన గల శ్రీ భాగ్యలక్ష్మి మందిరాన్ని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు మోదికి ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మోది, కుటుంబ సభ్యులను అమ్మవారి దుప్పట్టాతో సన్మానించి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం చాంద్రాయణగుట్ట ఇందిరానగర్‌లోని శ్వేతగంగ దేవాలయాన్ని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆతరువాత కుమ్మరివాడీలో సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి సోనా భయ్యా నివాసంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. సోనా భయ్యా, కుటుంబ సభ్యులు ప్రహ్లాద్‌మోదిని ఘనంగా సన్మానించారు. ప్రహ్లాద్‌మోది ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించారు. బస్తీవాసులు ఆయనతో ఫోటోలు, సెల్ఫీలు దిగారు.

సిఎండిని కలిసిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ జెఎసి

హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:



సిఎండీ జితేష్‌పాటిల్‌తో కందుకూరి శ్రీనివాస్ తదితరులు

ఇటీవల నూతన సిఎండీగా బాధ్యతలను స్వీకరించిన టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ జితేష్ వి పాటిల్‌ను తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ జేఏసీ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈసందర్భంగా ప్రత్యేకంగా సిఎండీతో సమావేశమై టర్న్‌కీ సిస్టంతో ఎదురవుతున్న సస్యలపై సమగ్రంగా వివరించారు. కాంట్రాక్టర్ల విన్నపాన్ని విన్న సిఎండీ టర్న్‌కీ సిస్టమ్ పరిశీలించి తగిన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినట్లు జెఏసీ చైర్మన్ కందుకూరి శ్రీనివాస్ తెలిపారు.

అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించడమే తమ లక్ష్యం

-బి ఏం ఎస్ జాతీయ అధ్యక్షుడు సుంకరి మల్లేశం

బి ఏం ఎస్ జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన సుంకరి మల్లేశం ను శుక్రవారం సత్కరిస్తున్న జి హెచ్ ఎం సి భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ

చిక్కడపల్లి మార్చి 6 ప్రభాతవార్త : భారతీయ మజ్దూర్ సంఘ్ కేవలం ఒక కార్మిక సంఘం మాత్రమే కాదు, అది కార్మికుల ఆత్మగౌరవ ప్రతీక అని సంఘ్ జాతీయ అధ్యక్షుడు సుంకరి మల్లేశం అన్నారు. శుక్రవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ బి ఎం ఎస్ కేంద్ర కార్యాలయంలో ఇటీవల సంఘ్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లేశంను జి హెచ్ ఎం సి భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ ఆధ్వర్యంలో సత్కరించే కార్యక్రమం జరిగింది. మల్లేశం మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమైంది అని, రాబోయే రోజుల్లో అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించడమే మన లక్ష్యం కావాలన్నారు. ఈపీఎఫ్ఓ ద్వారా కార్మికులకు అందాల్సిన ప్రయోజనాలను మరింత సులభతరం చేసేందుకు కృషి చేయడంతో పాటు ప్రతి కార్మికుడికి న్యాయం జరిగే వరకు బీఎంఎస్ పోరాటం కొనసాగుతుంది" అని పేర్కొన్నారు. టి.కృష్ణ మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి సుంకరి మల్లేష్ అందిస్తున్న సేవలు దేశవ్యాప్తంగా కార్మిక లోకానికి ఎంతో ప్రేరణగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఆయన నాయకత్వంలో కార్మికుల సమస్యలు పరిష్కారమై, సంక్షేమం మరింత బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఎంఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్, సీనియర్ నాయకులు జయేందర్, బీఎంఈయూ జనరల్ సెక్రటరీ టి. కృష్ణ, వైస్ ప్రెసిడెంట్లు రాధాకృష్ణ, బిక్షపతి, అడిషనల్ జనరల్ సెక్రటరీ ప్రద్యుమన్, ట్రెజరర్ వెంకటేష్, నాయకులు రూపేష్, రసూల్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

వంద రోజులు..135 అభివృద్ధి పనులు

- రూ. 40 కోట్ల పనులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ తదితరులు.

జూబ్లీహిల్స్, మార్చి 6, ప్రభాతవార్తః

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వల్లాల నవీన్‌యాదవ్ బాధ్యతలు స్వీకరించి వంద రోజులు పూర్తైన సందర్భంగా నియోజకవర్గంలో రూ. 40 కోట్లతో 135 అభివృద్ధి పనులను శుక్రవారం శంకుస్థాపన చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఎమ్మెల్యే నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో ఈ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నీవన్‌యాదవ్‌ను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి అపూర్వమైన విజయాన్ని అందించారన్నారు. వారి నమ్మకాన్ని నిలబెడుతూ ఆయన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ఒకొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నవీన్‌యాదవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని రానున్న మూడేళ్లలో అభివృద్ధికి చిరునామా మార్చి చూపిస్తానని చెప్పారు. గత నాయకులు, పాలకులు చేయలేని అభివృద్ధి పనులను చేసి చూపిస్తానన్నారు. 100 రోజుల్లో నిరంతం ప్రజలకు అందుబాటులో ఉంటూ తాగునీటి, డ్రైనేజీ, సీసీ దారులకు ప్రధాన్యతనిస్తూ పూర్తి చేస్తూ వస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని ఎర్రగడ్డ, వెంగళ్‌రావునగర్, శ్రీనగర్‌కాలనీ, యూసుఫ్‌గూడ, ఏజీకాలనీ, కృష్ణనగర్, రహమత్‌నగర్, కార్మికనగర్, రాజీవ్‌నగర్, బోరబండ, షేక్‌పేట డివిజన్‌లలో ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు వనం సంగీతశ్రీనివాస్‌యాదవ్, బాబా ఫసియుద్దీన్, సీఎన్ రెడ్డి, భవానీశంకర్, కాంగ్రెస్ నేతలు డివిజన్ల వారీగా పాల్గొన్నారు.

జ్యోతిషం శాస్త్రీయ ప్రమాణాలతో ఉండాలి : ఆచార్య వెలుదండ నిత్యానందరావు

జ్యోతిష రసఝరి విద్యాత్మక ప్రసంగ కార్యక్రమంలో పాల్గొన్న నిత్యానందరావు, టి.వి.సత్యనారాయణ, పద్మప్రియ, విశ్వవిద్యాలయ విద్యార్థులు

నాంపల్లి, మార్చి 6 ప్రభాతవార్త : ఖగోళ గ్రహాల గమనాలపై నిశిత అధ్యయనం, ఖచ్చితమైన కాలనిర్ణయాలతో జ్యోతిషం శాస్త్రియ ప్రమాణాలతో ఉండాలని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఉదయం నాంపల్లి విశ్వవిద్యాలయం లోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో విశ్వవిద్యాలయం జ్యోతిష వాస్తుశాఖ, సామాజిక తదితర శాస్త్రాలపీఠం ఏర్పాటు చేసిన రసఝరి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నిత్యానందరావు గ్రహాలు మానవ జీవితాల్ని ప్రభావితం చేస్తాయేకానీ నియంత్రించవని, కొంతమంది జ్యోతిష్యులు సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తుల బలహీనతలను ఆసరా చేసుకుంటున్నారని, అది సమాజానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదని హితవుపలికారు. అనంతరం జ్యోతిష వాస్తుశాఖ అధ్యాపకులు డా. ఎ.ఎస్.ఫణీంద్ర శాంతి ప్రక్రియలు-శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై విశ్లేషణాత్మక ప్రసంగం కావించారు. తదుపరి జ్యోతిషం మానవ జీవితాలపై ప్రభావం అనే శీర్షికతో ఒక్కొక్క గ్రహం, నక్షత్రం, రాశులపై విశ్వవిద్యాలయ ఎంఏ విద్యార్థులు కవిత పద్యగేయ రూపాలతో అద్భుతంగా ప్రదర్శించారు. వేద జ్యోతిషంలో కృత్రిమ మేధస్సు వినియోగం అనే విషయంపై ఎంఏ ద్వితీయ సంవత్సర విద్యార్థి; ఖగోళశాస్త్రం-జ్యోతిష శాస్త్రాల తులనాత్మక అధ్యయనంపై ఎంఏ విద్యార్థిని; జ్యోతిషశాఖ విద్యార్థులచే దారిదీపం నాటిక; ఎంఏ మొదటి సంవత్సర విద్యార్థులచే పంచాంగం, జ్యోతిష ప్రాచీన గ్రంథాలు తులనాత్మక అధ్యయనం ప్రదర్శనలు సభికులను అలరించాయి. ఈ సందర్భంగా అధ్యాపకులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

వినూత్నంగా హైదరాబాద్ నగర పిల్లల పార్లమెంట్

వినూత్నంగా నిర్వహించిన హైదరాబాద్ నగర పిల్లల పార్లమెంట్

సైఫాబాద్, మార్చి 6 ప్రభాతవార్త: వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో పిల్లల ఆరోగ్యం, భద్రత, పర్యావరణ, భవిష్యత్‌పై ప్రభావం చూపుతున్న అనేక సమస్యలపై వినూత్నంగా హైదరాబాద్ నగర పిల్లలు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించారు. హైదరాబాద్ నగరంలోని పిల్లలు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ సిటి చిల్డ్రన్స్ పార్లమెంట్‌కు చెందిన 105 మంది సభ్యులు ముఖ్యంగా మురికివాడలు, ఇతర అట్టడుగు వర్గాల ప్రజలు నివసిస్తున్న పిల్లల తరుపున గత నెల 3న ఐక్యరాజ్య సమితి సస్టైనబుల్ డెవల్‌మెంట్ గోల్ 11-సస్టైనబుల్ సిటీస్ అండ్ కమ్యూనిటిస్‌పై హైదరాబాద్ పరిస్థితుల నేపథ్యంలో ఈ పార్లమెంట్ సమావేశంలో చర్చించడం జరిగింది. పిల్లల పార్లమెంటెరియన్లు తమ జీవితాలను ప్రభావితం చేస్తున్న ముఖ్యమైన పట్టణ సమస్యలపై వారు చర్చించారు. వాటిలో ముఖ్యమైనవి వాయు కాలుష్యం, మూసి నది అభివృద్ధి ప్రాజెక్ట్, అందుబాటులో గృహాలు, డిజిటల్ భద్రత, సైబర్ సెక్యూరిటి, విపత్తుల సిద్ధత, మహిళలు, పిల్లల భద్రతపై ఈ పార్లమెంట్ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ వినూత్న కార్యక్రమంలో స్పీకర్‌గా తాన్యా, ప్రధాన మంత్రిగా వి.అరుషి, హోం, వ్యవహారాల శాఖ మంత్రిగా ఐ.సిరిష్, పర్యావరణం, కాలుష్యనియంత్ర మంత్రిగా వవన్‌సాయి, సమాచార సాంకేతిక శాఖ మంత్రిగా వి.అస్మిత, గృహనిర్మాణం, మౌలిక వసతుల శాఖ మంత్రిగా ఖుష్బూరాయ్, లింగ సమానత్వ శాఖ మంత్రిగా మొహమ్మదిసనా, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఎల్.మాధవి పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మీ మందిరంలో ప్రహ్లాద మోడీ పూజలు



చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహించిన ప్రహ్లాద మోదీ

చార్మినార్, మార్చి 6 ప్రభాతవార్త : భారత దేశ ప్రధాన మంత్రి నరేంద మోదీ సోదరుడు, అఖిల భారత సరసమైన ధరల దుకాణం డీలర్ల సమాఖ్య ఉపాధ్యక్షులు ప్రహ్లాద మోదీ శుక్రవారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోదరుడు ప్రహ్లాద మోదీ కుటుంబ సభ్యులతో కలిసి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని సందర్శించారు. మందిరం ట్రస్టీ శశికళ ఆలయ మర్యాదలతో ప్రహ్లాద మోదీకి స్వాగతం పలికారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ప్రగతి ప్రణాళికలో అందరూ భాగస్వాములు కావాలి

: ఉప కమిషనర్ రామేశ్వరరావు

జీడిమెట్ల, మార్చి 6, ప్రభాతవార్త

ప్రగతి ప్రణాళికలో అందరూ భాగస్వాములు కావాలని గాజులరామారం ఉప కమిషనర్ రామేశ్వరరావు అన్నారు. శుక్రవారం గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి సర్కిల్ అధికారులకు, ఉద్యోగులకు తగు సూచనలు చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతిరోజు షెడ్యూల్ ప్రకారము కార్యక్రమాలు నిర్వహించి హెడ్ ఆఫీస్ వారు నిర్దేశించిన ఫార్మాట్లలో రిపోర్టులు సబ్మిట్ చేయాలని ఆదేశించారు. అలాగే గాజులరామారం సర్కిల్ పరిధిలో బాలయ్య బస్తి, వి ఎస్ ఆర్ సెలెస్టియల్ టవర్స్ ఏరియాలో ఫ్రైడే డ్రైడే లోభాగంగా దోమల నివారణ కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీపాథ రామేశ్వర్, అందరూ అధికారులు, సర్కిల్ అన్ని విభాగాలకు సంబంధించిన ఉద్యోగులు యు సి డి ఆర్ పి లు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నారు.

10న విశాఖలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

సైఫాబాద్, మార్చి 6 ప్రభాతవార్త: మహిళలపై హింసను పెంచుతున్న ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 10న విశాఖపట్నంలో సభ నిర్వహిస్తున్నామని చైతన్య మహిళా సంఘం ప్రకటించింది. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి.జ్యోతి, ప్రతినిధులు వి.శ్రీదేవి, అలివేలు, సత్య, అరుణ, గిరిజ తదితరులు ఈ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. బాలికలు, మహిళల విద్యకు ఎంతో కృషి చేసిన సావిత్రిబాయిపూలే వర్ధంతి రోజు మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం స్ఫూర్తితో ఈ సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభలో ప్రముఖులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పల్లవి, శ్రీదేవి, శిరీష, లలిత, శ్రావణి, రాధ, డా.నిర్మలారాణి, లక్ష్మి, విమల, సత్యవతి, శ్యామల తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు.

ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్ళాల్సింది అధికారులే

- జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి స్పష్టీకరణ

నర్కి పూల్‌బాగ్‌లోని చార్మినార్ జోనల్ కార్యాలయం ఆవరణ పరిసరాలను పరిశీలిస్తున్న జెడ్సీ శ్రీనివాస్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట, మార్చి 6, ప్రభాతవార్త : జీహెచ్ఎంసి చార్మినార్ జోన్ పరిధిలో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అన్ని సర్కిళ్లలో ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్ళాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక తొలి రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్కి పూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో పలు విభాగాల నిర్వాహణను, పరిసరాలలో పారిశుధ్యం పనులను పరిశీలించారు. అపరిష్కృత సమస్యల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను నేటి (శుక్రవారం) నుంచి జూన్ 12వ తేదీ వరకు మూడు నెలల పాటు ఐదు దశలలో, 10 థీమ్‌లతో నిర్వహించనున్నట్లు వివరించారు. పౌరసేవలకు, ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రజా సమస్యలు, పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్య నిర్వహణ, కార్యాలయాల పరిసరాల పరిశుభ్రత, క్రీడా మైదానాలు, పార్కులు, ప్రధాన రోడ్లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు, పబ్లిక్ టాయిలెట్స్ తదితరాలను ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలన్నారు. మొదటి రోజు జోన్ పరిధిలోని సంతోష్‌నగర్, యాకుత్‌పురా, మలక్‌పేట్, చార్మినార్, మూసారాంబాగ్ సర్కిళ్లలోని 18 కార్యాలయాలను పరిశుభ్రం చేసినట్లు వెల్లడించారు. సుమారు 6.20 టన్నుల చెత్తను తొలగించడం జరిగిందన్నారు. సర్కిళ్ల వారీగా ప్రతి విభాగంలోని అధికారుల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నివేదికలు రూపొందిస్తామన్నారు. జోనల్ వెంట యాకుత్‌పురా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుభాష్‌రావు, వెటర్నరీ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వివేకానంద్, యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ దేవజా, పలు విభాగాల అధికారులు, జోనల్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

హర్దీప్ సింగ్ పూరి రాజీనామా చేయాలి : మహిళా కాంగ్రెస్ డిమాండ్

మంత్రి హర్దీప్ సింగ్ పూరి దిష్టి బొమ్మను దగ్ధం చేసిన దృశ్యం

చిక్కడపల్లి , మార్చి 6 (ప్రభాతవార్త) : కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అశోక్ నగర్ చౌరస్తాలో సికింద్రాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుస్తకాల కవిత ఆధ్వర్యంలో శుక్రవారం బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు హర్దీప్ సింగ్ పూరి మంత్రి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రసన్నాల కవిత, రాష్ట్ర అధ్యక్షురాలు మొగలి సునీతారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రసన్నాల కవిత మాట్లాడుతూ.. ఇటీవల వెలుగులోకి వచ్చిన జెఫ్రీ ఎప్స్టీన్ వ్యవహారంలో హర్దీప్ సింగ్ పూరికి సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. చిన్నారులను, అమ్మాయిలను వేధించే ఇటువంటి అరాచక శక్తులతో సంబంధం ఉన్న వ్యక్తి కేంద్ర మంత్రిగా కొనసాగడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇంత జరుగుతున్నా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించకపోవడం, సదరు మంత్రిని సమర్థించడం విచారకరమని ఆమె విమర్శించారు. అమ్మాయిలను ఎంపిక చేసి ఎప్స్టీన్ దీవులకు పంపడం, వారిని లైంగిక వేధింపులకు గురిచేయడం వంటి దారుణాల వెనుక ఉన్న వారి అసలు రంగు బయటపడిందని ధ్వజమెత్తారు. మహిళలకు, చిన్నారులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆపబోమని, వెంటనే కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని మహిళా కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులను అత్యుత్తమ విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత పాఠశాలదే : ఎమ్మెల్యే కె.పి.వివేకానందగౌడ్

రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభిస్తున్న వివేకానందగౌడ్, రమణాచారి, అశ్వినిసుబ్బారావు, హనుమంతరావు, నరేష్ తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 6 ప్రభాతవార్త :

విద్యార్థులను అత్యుత్తమ విద్యావంతులుగా, ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత పాఠశాలలు, ఉపాధ్యాయులదేనని, ఎమ్మెల్యే సభ్యుడు కె.వి.వివేకానందగౌడ్ అన్నారు. శివా విద్యానికేతన్ యాజమాన్యం శ్రీగాయిత్రి స్కూల్ పేరిట నూతన విద్యాలయాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన కె.పి.వి వేకానందగౌడ్ విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, వివేకానంద సేవాసమితి చైర్మన్ సిహెచ్.హనుమంతరావు, అశ్వినీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సిహెచ్.వి.(అశ్వినీ)సుబ్బారావు, గౌరవ అతిథులు గాయత్రి కళాశాలల డీన్ నరేష్, జానకీరాములు, రాజశేఖరరెడ్డి, సాధన నరసింహాచార్య, కల్లాన్, డి.నాగరాజు, బిజెపి కౌన్సిల్ సభ్యులు షణ్ముఖ శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులతో కలిసి రిబ్బన్‌కట్ చేసి విద్యాసంస్థను ప్రారంభించి నాణ్యతమైన విద్యాబోధనతో విద్యార్థులు రాష్ట్ర, దేశ గౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసేలా శిక్షణివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు, ప్రముఖ విద్యావేత్త లక్ష్మిసుభాషిణి, కార్యదర్శి నరేంద్రకృష్ణ, ఉపకార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



సీఎం ఆర్థిక సహాయ పత్రాన్ని బాధితులకు అందజేస్తున్న కాంగ్రెస్ నేత నగేష్

చాంద్రాయణగుట్ట, మార్చి 6, ప్రభాతవార్త : రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని చాంద్రాయణగుట్ట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోయ నగేష్ తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మణెమ్మకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన లక్షా 65వేల రూపాయల ఆర్థిక సహాయ పత్రాన్ని శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో కోట్లాది రూపాయల సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సన్నబియ్యం, ఉచిత కరెంటు, సబ్సిడీగ్యాస్, మహాలక్ష్మి, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఘన సన్మానం

పేట్ బషీరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త

మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

286 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మస్కూరి పద్మ, విజయదేవి, కవిత, కృష్ణవేణి ఆధ్వర్యంలో మహిళలకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను శాలువాలతో సత్కరించి అడ్వాన్స్‌గా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కుంట పద్మ సిద్ధిరాములు, సమ్మయ్య, నేత చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్, సృజన్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇంటర్ చదివిన యువతిని వివాహం చేసుకున్న ముగ్గురు పిల్లల తండ్రి

జూబ్లీహిల్స్, మార్చి 6, ప్రభాతవార్తః

పెళ్లై ముగ్గురు పిల్లలున్న ఒక హోంగార్డు ఒక యువతిని వివాహం చేసుకొన్న సంఘటన బంజారాహిల్స్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి ఇటీవల విధుల నిమిత్తం మేడారం వెళ్లాడు. అదే జాతరకు నగరం నుంచి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటర్ పూర్తి చేసుకున్న ఒక యువతి(22) తన తల్లి కనిపించడం లేదని హోంగార్డు కూర్చొన్న ట్రాఫిక్ బూత్‌ను ఆశ్రయించింది. ఇద్దరు కలిసి గంట వ్యవధిలోనే ఆమె తల్లిని గుర్తించారు. ఇలా ఏర్పడిన పరిచయం వీరిద్దరి మధ్య ప్రేమకు దారితీసింది. నగరానికి వచ్చిన తరువాత ఇద్దరూ తరుచుగా కలుసుకునేవారు. కాగా హోంగార్డు భార్య తన ఇద్దరు ఆడపిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లగా కుమారుడితో ఉన్న అతను గత నెల 25న తను ప్రేమించిన యువతిని అమీర్‌పేటలోని ఒక దేవాలయంలో వివాహం చేసుకున్నాడు. ఇటీవల ఈ విషయాన్ని యువతి తల్లిదండ్రులు గుర్తించారు. కాగా తమకు రక్షణ కల్పించాలంటూ హోంగార్డు, యువతి ఇద్దరు శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. వివాహం చేసుకొని విడాకులు తీసుకోకుండా మరో పెళ్లి ఎలా చేసుకుంటావంటూ పోలీసులు హోంగార్డును ప్రశ్నించగా తాను కోర్టును ఆశ్రయించినట్లు తెలిపాడు. కాగా యువతి మేజర్ కావడంతో పోలీసులు ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారిద్దరిని అక్కడి నుంచి వివరాలు సేకరించి పంపించారు.

మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు

చాంద్రాయణగుట్ట, మార్చి 6, ప్రభాతవార్త : మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఒక వ్యక్తికి కోర్టు మూడేళ్ళ కఠిన కారాగారశిక్ష, రూ.ఐదువేల జరిమాన విధించారు. షాహినాయత్‌గంజ్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ కేసు వివరాలు... బహదూర్‌పురా, కోకబజార్‌కు చెందిన వ్యాపారి మహ్మద్ అయుబ్ ఎలియాస్ అవైస్ (34) 2023లో పదేళ్ళ మైనర్ బాలికను బలవంతంగా ఒకమైదానంలోని మూత్రశాలకు తీసుకువెళ్ళి తన మొబైల్‌ఫోన్‌ను పట్టుకోమని చెప్పాడు. అనంతరం ఆ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో ఆబాలిక ప్రతిఘటించి గట్టిగా కేకలు వేసింది. నిందితుడు అక్కడి నుండి పారిపోయాడు. సమీపంలోని మహిళలు ఆ బాలికను రక్షించి తండ్రికి అప్పగించారు. జరిగిన విషయాన్ని ఆ బాలిక తండ్రికి వివరించింది. అతడు షాహినాయత్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా బాధిత బాలికను భరోసా కేంద్రానికి తరలించి 180 బిఎన్ఎస్ఎస్ స్టేట్‌మెంట్ నమోదు చేశారు. గోషామహల్ ఎస్ఐ లక్ష్మయ్య, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామ్‌రెడ్డి, భరోసా లీగల్ కౌన్సిలర్లు టి.కల్పన, ఎ.ఆర్.హిమ మీనన్, కోర్టు లైజనింగ్ అధికారులు వై.ఆంజనేయులు, సుశీల్ సింగ్‌ల సమిష్టి కృషితో కోర్టు ముందు చార్జ్‌షీట్‌ను దాఖలు చేశారు. నాంపల్లి 12వ అదనపు సెషన్స్ జడ్జి కేసును విచారించి నిందితుడు మహ్మద్ అయుబ్‌కు మూడేళ్ళ జైలుశిక్ష, రూ.ఐదువేల జరిమానా విధించారు. కేసును మహిళా భద్రతా విభాగం డీసీపీ డాక్టర్ లావణ్య, ఏసీపీ ప్రసన్నలక్ష్మి, ఇన్‌స్పెక్టర్ పల్లె పద్మ, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ మేరీ అగస్టీన్లు సమన్వయం చేశారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన సంబంధిత అధికారులను నగర పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ అభినందించారు.

సినీ అవకాశాల పేరుతో అసభ్య చేష్టలు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు

జూబ్లీహిల్స్, మార్చి 6, ప్రభాతవార్తః

సినీ అవకాశాల కోసం వచ్చిన ఒక యువతిని అవకాశం పేరుతో అసభ్యకర దృశ్యాలను చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్న ఒక వెబ్ సిరీస్ దర్శకుడిపై జూబ్లీహిల్స్ ఠాణాలో కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. శ్రీకృష్ణనగర్‌లో నివసించే శంకర్(25) రీల్స్‌తోపాటు వెబ్‌సిరీస్‌లకు దర్శకత్వం వహిస్తాడు. సినీ అవకాశాల కోసం కాకినాడ నుంచి వచ్చిన ఒక యువతి(23)కి వెబ్‌సిరీస్‌లో అవకాశం కల్పించాడు. కారులో కొన్ని అభ్యంతరకమైన దృశ్యాలను చిత్రీకరించి వాటిని ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశాడు. ఇది గమనించిన యువతి తల్లిదండ్రులు ఆమెపై కోపగించుకోవడంతో ఆయా వీడియోలను తొలగించాలంటూ యువతి శంకర్‌ను కోరింది. వీడియోలు తీయకపోగా ఆమెను బ్లాక్ మెయిల్ చేయడం మొదలు పెట్టాడు. దీంతో యువతి పోలీసులను ఆశ్రయించగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సర్వీస్‌రోడ్డును పునరుద్ధరించాలి

బిజెపి సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్‌ముదిరాజ్

హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త: అంబర్‌పేట్ మహంకాళి దేవాలయం నుంచి బోడ్రాయి వరకు ఉన్న సర్వీస్ రోడ్డును పునరుద్ధరించాలని బీజేపీ సీనియర్ నేత చింతల శ్రీనివాస్‌ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ అంబర్‌పేట ఫ్లైఓవర్ ప్రారంభించి ఏడాది కావస్తున్నా, మహంకాళి దేవాలయం ఎదురుగా ఉన్న సర్వీస్‌రోడ్డును మాత్రం నిర్మాణం చేయలేదని ఆరోపించారు. అతి ప్రధానమైన ఈ సర్వీస్ రోడ్డును నిర్మాణం చేయకపోవటం వల్ల అటుగా ప్రయాణం చేసే ఉద్యోగులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రాళ్ల పైకి తేలి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు గుంతల మయంగా ఉండి, దుమ్ము లేచి, కాలుష్యం పెరిగిపోవటంతో, స్థానికులు అనారోగ్య పాలవుతున్నారని అన్నారు. వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ఈరోడ్డు అస్తవ్యస్తంగా ఉండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, తక్షణమే అధికారులు స్పందించి, రోడ్డును నిర్మాణం చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

బాలంరాయి కాశీ శివలింగేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి6ప్రభాతవార్త: ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బాలంరాయిలోని కాశీ శివలింగేశ్వర స్వామి దేవాలయ 37వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, రాములుతో పాటు ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న జంపనప్రతాప్

శివాజి నగర్‌లో పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి6ప్రభాతవార్త: కంటోన్మెంట్ 2వ వార్డు శివాజి నగర్‌లో ప్రసిద్ధిగాంచిన కాశీ శివలింగేశ్వర ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు మహేందర్, ఆలయ కమిటీ ప్రతినిధులు రాములు, జనార్ధన్, ఐలయ్య, దుర్గయ్య, బాల్‌రాజ్, మల్లేష్, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

హెల్మెట్ లేని వాహనదారులకు హెల్మెట్లు అందిస్తున్నాం

తిరుమల గిరిలో హెల్మెట్ బ్యాంకు ప్రారంభిస్తున్న ట్రాఫిక్ అదనపు డీసీపీ లక్ష్మీ, ఏసీపీ శంకరరాజు.

బేగంపేట మార్చి 6, ప్రభాతవార్త

ద్విచక్ర వాహన దారులను ప్రమాదాల నుంచి కాపాడేందుకు తిరుమల గిరిలో హెల్మెట్ బ్యాంకు ను ప్రారంభించినట్లు తిరుమల గిరి ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు. శుక్రవారం వాహనదారుల రక్షణ కోసం తిరుమల గిరిలో హెల్మెట్ బ్యాంకు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్ గిరి ట్రాఫిక్ అదనపు డీసీపీ లక్ష్మి వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకరరాజు మాట్లాడుతూ రోడ్డుపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి పూర్తి వివరాలు సేకరించి వారికి ముందుగా తాము ఈ హెల్మెట్ బ్యాంకు ద్వారా హెల్మెట్ అందజేస్తామని, 24గంటల్లోగా వారు కొత్త హెల్మెట్ కొనుక్కుని వారు తీసుకున్న హెల్మెట్‌ను తిరిగి హెల్మెట్ బ్యాంకులో జమచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వారి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. పీలియన్ రైడర్ (వెనుక కూర్చున్న)వారు కూడా తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే కారు నడుపుతున్న వాహనదారులు తప్పకుండా సీటు బెల్టు ధరించాలన్నారు. రోడ్డు బద్రతపై అవగాహనా పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఏసీపీ తెలియజేసారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు వి.సర్దార్‌నాయక్, జానకి రాములు, అదనపు ఇన్స్‌పెక్టర్ శంకరయ్య సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యసభ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డికి అభినందనల వెల్లువ



వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సత్యం శ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 6, ప్రభాతవార్త

రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగా మాట్లాడుతూ ప్రతిక్షణం కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్న విధేయుడికి అధిష్టానం పట్టం కట్టడం అభినందనీయం అన్నారు. పార్టీ అధిష్టానం రాజ్యసభకు అవకాశం కల్పించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారధిగా ఉండి, ప్రతి కార్యకర్త సమస్యలను తెలుసుకుంటు సామాన్య కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీని బలోపేతం చేస్తూ వచ్చారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రముఖ పాత్ర పోషించి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసి సీఎం రేవంత్ రెడ్డికి వెన్నంటే ఉండి, అహర్నిశలు కష్టపడ్డా సరైన వ్యక్తికి గుర్తింపు వచ్చిందని హర్షం వ్యక్తం చేసారు. ప్రభుత్వ సలహాదారుగా సేవలందించిన వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నిక కావడం అభినందనీయమని అన్నారు.

ఫీజుబకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి : ఎంపి.ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త: రాష్ట్రంలోని 16 లక్షల మంది బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజులు స్కాలర్ షిప్ బకాయిలు చెల్లించాలని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శుక్రవారం హైదరాబాద్ కలెక్టర్ వద్ద వేలాదిమంది కార్యకర్తలు ముట్టడించారు. ఈముట్టడి కార్యక్రమానికి జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్, రాష్ట్ర బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు పగిళ్ళ సతీష్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంతవరకు 8వేల కోట్లుకు వెయ్యి కోట్లు కూడా ఇవ్వలేదు. అన్ని స్కీములకు కాంట్రాక్టకు వేల కోట్లు ఇస్తూ చదువుకునే విద్యార్థులకు మాత్రం ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. స్కాలర్‌షిప్‌లకు రాకపోవడంతో హాల్ టికెట్లు ఇవ్వడం లేదని సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారన్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు. కోర్సు పూర్తి చేసిన 56 సంవత్సరాలు గడిచిన డబ్బులు లేక సర్టిఫికెట్స్ తీసుకోవడం లేదు. ఏంటో ముఖ్యమైన స్కాలర్ షిప్ , ఫీజు బకాయిలు, స్కీమును ప్రభుత్వం నిరక్ష్యం చేయడం తగదన్నారు. ఈ స్కీము పెట్టిన తర్వాత గ్రామాల్లో వ్యవసాయ కూలీల పిల్లలు, మెడిసన్, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీలు చదువుతున్నారు, పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు దఫాలుగా 1500 కోట్లు విడుదల చేశారు. కానీ మన రాష్ట్రంలో ఫీజులు, స్కాలర్షిప్లు, విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేషవిద్యార్థి సంఘం అధ్యక్షులు పగిళ్ళ సతీష్, ఐఖ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య, శివ కుమార్ యాదవ్, అంజి గౌడ్, నిఖిల్ పటేల్, చరణ్, యశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడిలో ఆర్.కృష్ణయ్య, ర్యాగ అరుణ్, పగిళ్ల సతీష్, తదితరులు

హైకోర్టు ఆదేశాల ప్రకారం ప్రభుత్వం డిమాండ్లను అమలు చేయాలి

సైఫాబాద్, మార్చి 6 ప్రభాతవార్త: తెలంగాణ సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమించిన తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఆదేశాల ప్రకారం తక్షణమే ఇంటి స్థలం, పెన్షన్, గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల దళిత ఫోరం డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫోరం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్రె సునీల్‌కుమార్, డాక్టర్ టి.ఎస్.వంశతిలక్ మాట్లాడుతూ గత నెల 23వ తేదీన హైకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఉద్యమకారులకు అమలు చేయాలని, రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినప్పటికి ఉద్యమకారులకు తగిన గుర్తింపు లేదని విచారం వ్యక్తం చేశారు. గత తెలంగాణ ఉద్యమాలను నెమరేసుకుందాం, తెలంగాణ ఉద్యమకారుల హక్కులను సాధించుకుందాం అనే నినాదంతో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేకు, మిలియన్ మార్చ్‌లో ఈ నెల 10 నుంచి 33 జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలను సమర్పిస్తామన్నారు. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో ఉద్యమకారులు, ప్రజా సంఘాలతో కలిసి భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. అలాగే ఉద్యమకారులకు హైదరాబాద్ నగరంలో ఐదు ఎకరాల స్థలంలో ఉద్యమకారుల భవనాన్ని నిర్మించాలన్నారు. ఈ సమావేశంలో ఫోరం నాయకులు పి.రామన్న, బాలయ్య, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సునీల్‌కుమార్. చిత్రంలో రామన్న, డాక్టర్ టిఎస్ వంశతిలక్ తదితరులు ఉన్నారు

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అల్వాల్, మార్చి 6 ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల సిబ్బందిని ఘనంగా సన్మానించడం జరిగింది. మాజీ కౌన్సిలర్ జ్యోతి శ్రీనివాస్ గౌడ్ వైద్యులు ఇతర మహిళా సిబ్బందిని అభినందించారు. మహిళలు నేడు అన్ని రంగాలులో ఉన్నత స్థితిలో ఉండడం మంచి పరిణామమని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న మహిళా సిబ్బంది సేవలు అనిర్వచనీయమని జ్యోతి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శారద, నర్సమ్మ, జయమ్మ, మాధవి, ఉష, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయండి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న కాలనీ వాసులు

అల్వాల్, మార్చి 6 ప్రభాతవార్త: ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కాలనీ వాసులు వినతి పత్రం అందించారు. శుక్రవారం ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో వెంకటాపురం డివిజన్‌కు చెందిన ప్రుడెన్షియల్ బ్యాంక్ కాలనీ వాసులు కలిశారు. కాలనీకి చెందిన పార్కులో జిమ్ ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యేను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత అనీల్ కిషోర్ కాలనీ వాసులు విజయ శేఖర్, కిషన్ కుమార్, రమేష్ బాబు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో మాజీ హోం మంత్రి మహమ్మద్ అలీ

విందులో మాజీ హోం మంత్రి మహమ్మద్ అలీ

అల్వాల్, మార్చి 6 ప్రభాతవార్త: అల్వాల్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో మాజీ హోం మంత్రి మహమ్మద్ అలీ పాల్గొన్నారు. ఆర్టీసీ కాలనీలోని బుర్మానీ కమ్యూనిటీ వాసులు ఏర్పాటు చేసిన విందుకు మహమ్మద్ అలీతో పాటుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు సబిత అనీల్ కిషోర్, శాంతి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నేతలు పెద్ద సంఖ్యలో విచ్చేశారు.

నగరంలో హిట్ అండ్ రన్

- స్కూటీని ఢీకొట్టి పరారైన డాక్టర్

హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త

నగరంలో హిట్ అండ్ రన్ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 2వ తేదీన గాంధీనగర్ పీఎస్ పరిధిలో కవాడిగూడ నుంచి రాణిగంజ్ వైపు వెళ్తుండగా గాంధీనగర్‌లో భారత్ పెట్రోల్ పంపు దగ్గర నిలోఫర్ డాక్టర్ ముందు వెళ్తున్న స్కూటీని తన కారుతో ఢీకొట్టి ఆపకుండా వెళ్లింది. సీసీటీవీలో ఈ ఘటన రికార్డు అయింది. ఈ ఘటనలో స్కూటీపై వెళ్తున్న బీరం కృష్ణకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కారు నెంబర్‌ను ట్రేస్ చేశారు గాంధీనగర్ పోలీసులు. ఆ కారు నిలోఫర్ డాక్టర్ బెక్కం విజయ నిర్మల పేరుతో రిజిస్ట్రేషన్ అయివుంది. డాక్టర్ పై హిట్ అండ్ రన్ కేసు నమోదు చేయకుండా 125 (ఎ) నిర్లక్ష డ్రైవింగ్ కింద కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే హిట్ అండ్ రన్ కేసు నమోదు చేసి మహిళా డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు కోరుతున్నారు. కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీరం కృష్ణ ఆస్పత్రి నుంచి డిశ్చార్జీ అయ్యారని, ఆయన ఆరోగ్యంగా ఉన్నట్లు గాంధీనగర్ పోలీసులు పేర్కొనడం గమనార్హం.

వేం నరేందర్ రెడ్డిని సన్మానించిన నాయకులు

నరేందర్ రెడ్డిని సన్మానించి, శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నిజాంపేట్, మార్చి 6, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా అభినందనలు వెల్లువెత్తాయి. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి, డీసీసీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఆయన రాజకీయ ప్రయాణం మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవరెడ్డి, కే.ఎం. గౌరీష్, బట్ట పాలకృష్ణ, గడ్డం రాజేందర్ రెడ్డి, మన్నే రాజు, లక్ష్మ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, రషీద్, ఆలేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సిఎను భ్రష్టుపట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

సైఫాబాద్, మార్చి 6 ప్రభాతవార్త:

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)ను భ్రష్టుపట్టించిన వారిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, బిసిసిఐ కఠినంగా చర్యలు తీసుకోవాలని ది తెలంగాణ డిస్ట్రిక్స్ క్రికెట్ అసోసియేషన్, శాట్స్ మాజీ ఛైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. హెచ్‌సిఎలో జరుగుతున్న తాజా పరిణామాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి కోసం హెచ్‌సిఎకు, బిసిసిఐకు ఇచ్చిన నిధుల విషయం రెండు దశాబ్దాల క్రితం వివాదాన్ని తెరపైకి తీసుకువచ్చి ఏకంగా ఒకే సారి 68.3 కోట్ల భారీ మొత్తాన్ని విశాఖ ఇండస్ట్రీస్‌కు బదిలీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మేధావులు, రాజకీయ నాయకులు, క్రికెట్ అభిమానులు ఆలోచించి దీనిపైన విస్తృతంగా చర్చించి తాను జరిపే పోరాటానికి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో హెచ్‌సిఎపై తమ అధిపత్యం కోసం రాష్ట్రంలోని క్రికెట్ వ్యవస్థను నాశనం చేస్తున్నారని, విశాఖకు నిధులను బదిలీ చేయడం దారుణమన్నారు.

సంజీవరెడ్డి నగర్‌లో నాలా ఆక్రమణలపై ఎమ్మెల్యే తలసాని ఆగ్రహం

సంజీవరెడ్డి నగర్, మార్చి 6, ప్రభాతవార్త: నాలాపై ఏర్పడిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అమీర్‌పేట్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో గాయత్రీ నగర్ ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీటితో కాలనీ ముంపునకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. సమస్య తీవ్రతను గుర్తించిన అప్పటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కృషితో నాలా అభివృద్ధి, నిర్మాణ పనులు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ పనుల్లో సుమారు 80 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే నాలాపై శ్లాబ్ వేసిన తర్వాత ఏర్పడిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఓపెన్ నాలాలో పూర్తిస్థాయిలో పూడిక తొలగించాలని, వ్యర్థాలు వేయకుండా అడ్డుకునేందుకు నాలాకు జాలి ఏర్పాటు చేయాలని సూచించారు. గాయత్రీ నగర్ వాసుల వరద ముంపు సమస్య ఇక శాశ్వతంగా పరిష్కారమవుతుందని ఎమ్మెల్యే తలసాని తెలిపారు. ప్రస్తుతం నాలాపై శ్లాబ్ పనులు పూర్తయ్యాయని, కాలనీలో రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరైనట్లు చెప్పారు. త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రజలు చెత్త, ఇతర వ్యర్థాలను నాలాల్లో వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, అమీర్‌పేట్ సర్కిల్ దీది సుజాత, వాటర్ వర్క్స్ డీజీఎం ఆశిష్, శానిటేషన్ డీఈ వెంకటేష్, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేశ్వరి, ఏఈ జమీర్, ఎలక్ట్రికల్ ఏఈ మౌనిక, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింహ, ఆకుల రాజు, గుడిగే శ్రీనివాస్ యాదవ్, వనం శ్రీనివాస్, హరిసింగ్, జితేందర్ శుక్లా, ఉత్తమ్ కుమార్, అర్జున్ గౌడ్, కాలనీ వాసి వినోద్ పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

పాతబస్తీలో ఆమెరికా, ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా నల్లా జెండాలతో నిరసన

ఆమెరికా, ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా నల్లా జెండాలు పట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లింలు

చార్మినార్, మార్చి 6 ప్రభాతవార్త : ఇరాన్‌పై ఆమెరికా, ఇజ్రాయిల్ దేశాలు దాడులను వెంటనే నిలిపి వేయాలని జాక్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం చార్మినార్ సమీపంలోని పంచమోహల్లా రహదారిలో జాక్ అధ్యక్షులు ముస్తాక్ మాలిక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో పాటు పలువురు ముస్లింలు నల్ల జెండాలు పట్టుకుని ఆమెరికా ,ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఇరాన్‌పై దాడులు వెంటనే నిలిపి వేయాలని జాక్ అధ్యక్షులు ముస్తాక్ మాలిక్, చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్‌లు డిమాండ్ చేశారు. యుద్ధం వల్ల ఎంతో నష్టం జరుగుతుందని మన దేశానికి చెందిన లక్షలాది కార్మికులు బయట దేశాలలో ఉన్నారని తెలిపారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖుమేనీ చంపటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇరాన్‌పై దాడులను తక్షణమే ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముజీబుల్లా షరీఫ్, రషీద్ ఖాన్‌తో పాటు పలు పాతబస్తీకి చెందిన ముస్లింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

మైనార్టీలు తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాటం చేయాలి

మక్కామసీదులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంబిటి అధ్యక్షులు పర్వతుల్లా ఖాన్

చార్మినార్, మార్చి 6 ప్రభాతవార్త : ముస్లింలు తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎంబిటి అధ్యక్షులు పర్వతుల్లా ఖాన్ అన్నారు. రంజాన్ మాసంలోని మూడవ శుక్రవారం సందర్భంగా మక్కామసీదులో ప్రత్యేక ప్రార్ధనలు అనంతరం జరిగిన యౌముల్ ఖురాన్ పఠనం కార్యక్రమంలోఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు, రోజుకు మైనార్టీలపై దాడులు పెరిగి పోతున్నాయని తెలిపారు. ఇరాన్‌పై ఆమెరికా, ఇజ్రాయిల్ దాడులను ఆయన ఖండించారు. రంజాన్ మాసం ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజాదుల్లాఖాన్‌తో పాటు ఎంబిటి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మక్కామసీదులో జరిగిన ప్రార్ధనలు సందర్భంగా చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

పారిశ్రామిక ప్రగతికి కార్మికులే పట్టుకొమ్మలు : కె.ఎం.ప్రతాప్

కుత్బుల్లాపూర్, మార్చి10 ప్రభాతవార్త

శ్రమశక్తి అవార్డుగ్రహీత కె.ఎం.ప్రతాప్ ఆధ్వర్యంలో ఆల్‌మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఐదవ వేతన ఒప్పంద పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

పారిశ్రామిక ప్రగతికి కార్మికుల శ్రమ ఎంతో ఊతమిస్తుందని ఐఎన్‌టియుసి రాష్ట్రనాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత కె.ఎం. ప్రతాప్ అన్నారు. గాంధీనగర్ పారిశ్రామికవాడలోని అల్‌మెలో ప్రైవేట్ లిమిడెట్ కంపెనీ కార్మికులు, యాజమాన్యం సౌజన్యంతో వరసగా ఐదవ వేతన ఒప్పందం శుక్రవారం ఆల్‌మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్మిక సంఘ ప్రతినిధులు, కార్మిక శాఖ అధికారులు. యాజమాన్యంతో కలిసి పాల్గొన్నారు. కార్మికులు, యాజమాన్య సమన్వయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథి పాల్గొని ప్రసంగించారు. వరసగా మూడు సంవత్సరాల కాల వ్యవధిలో ప్రతికార్మికుడికి ప్రతి నెలరు. లు.12.000 పెరిగేవిధంగా నిర్ణయం తీసుకోవడంపట్ల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. కార్మికశాఖ డిప్యుటీ లేబర్ కమిషనర్ జె.శ్యామ్ సుందర్ సమక్షంలో అల్‌మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ జనరల్‌మేనేజర్ కె. వీర్రాజు, ప్రొడక్షన్ మేనేజర్ బి.హెచ్.వి.ఎస్.మూర్తిలు కార్మికుల సంక్షేమానికి కట్టుబడి వుండటంపట్ల వారికి కార్మికుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

నేడు అంతరాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నిజాంపేట్, మార్చి 6, ప్రభాతవార్త : మహిళలను గౌరవిస్తూ మామ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు హాస్పిటల్ నాలుగో అంతస్తులోని ఆడిటోరియంలో నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జె.జె. హాస్పిటల్ ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ ఎల్. జయంతి రెడ్డి, ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ అండ్ మీడియా ఎడ్యుకేషన్ సీఈఓ ధాన్యం గీతా భాస్కర్, జీఎస్టి, స్టేట్ టాక్స్ తెలంగాణ జాయింట్ కమీషనర్ వై. శ్రీలీలలు హాజరుకానున్నారు. అదేవిధంగా అతిథులుగా మమతా ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ పువ్వాడ వసంత లక్ష్మి, మామ్స్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పువ్వాడ అపర్ణ రాజ్‌లు పాల్గొననున్నారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, NAVEEN JAIN (Old Name) S/o. Mahaveer Chand R/o.10-7-49, Line Bazar, Chilkalguda, Sec-bad-3. have changed my name as MAHAVEER NAVEEN CHAND (New Name) vide affidavit dt 04.03.26

★ I, DIPTI NAVEEN CHAND (Old Name) W/o. Mahaveer NAVEEN Chand R/o.10-7-49, Line Bazar, Chilkalguda, Sec-bad-3. have changed my name as DEEPTY (New Name) vide affidavit dt 04.03.26

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్
చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, ఎల్.బి. నగర్ జోన్

అత్యవసర టెండర్ ప్రకటన

క్ర.సం.1, నిట్ నం. 12/SE(M)&CTO/LBNZ/MMC/2025-26, తేది: 05.03.2026
పని పేరు: MMC, L.B. నగర్ జోన్ యొక్క వివిధ సర్కిల్స్‌లో 9 రోజుల యొక్క కాలం CURE 99 రోజుల కార్యాచరణ ప్రణాళికా ప్రోగ్రాం దృష్ట్యా వాహనాలను & మెషినరీ నియమించుట. మొత్తం రూ.లక్షలలో: 40.78. బిడ్స్ స్వీకరణలకు ప్రారంభ/చివరి తేదీ & సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 06.03.2026 ఉ.11.00 గం. మరియు ముగింపు తేది: 07.03.2026 ఉ.11.00 గం. ఆఫీస్ పేరు & చిరునామా: ఫోన్ నం. CTO, LBNZ, GHMC జోనల్ కార్యాలయం, గడ్డిఅన్నారం, హైదరాబాద్ 7995009122. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- SE (M) & CTO, L.B. నగర్ జోన్, MMC
DIPR.No.16467-PP/CL/Advt/1/2025-26, తేది: 06.03.2026

తెలంగాణ ప్రభుత్వం
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

లేఖ నం. 10/CMC/MPR-50/EE/2025-26, తేది: 06.03.2026, పనుల సంఖ్య: (04) పనులు. అంచనా ధర: రూ.17.00 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ: 07.03.2026 సమయం: మ.2.00 గం. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేదీ: 11.03.2026 సమయం: మ.2.00 గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ & సమయం: 11.03.2026 సమయం: మ.2.30 గం. ప్రైస్ బిడ్ తెరచు తేదీ: 11.03.2026 సమయం: మ.2.45 గం. సంబంధిత అధికారి పేరు & చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మాదాపూర్ సర్కిల్-50, సెల్: 9154299633. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మాదాపూర్ సర్కిల్-50, CMC,
DIPR.No.16528-PP/CL/Advt/1/2025-26, తేది: 06.03.2026

PUBLIC NOTICE

General Public are here by informed by my Clients **Smt. Pulluri Aparna**, D/o.Yadagiri, **Bijjala Mani Kumar**, S/o. Veeresham, R/o.H.No.1-143, Raghunathpur, Nalgonda Dist, have been entered agreement of Sale with the original owner **Sri.Balu Ramana Reddy**, S/o. Obul Reddy, R/o.38-87/66/1 Akula Narayana Colony, Near Sainikpuri X Road, Ambedkar Nagar, Malkajgiri for purchase of Residential House Semi Finished Residential Duplex House on Plot No. 29 Part admeasuring 150 Sq. yds constructing with a built up area of 1491.66 Sft of RCC Roof in Ground and First Floors, in Sy.No.408/Part situated at Rampally Village, under Nagaram Municipality, Keesara Mandal, Medchal Malkajgiri Dist, Telangana State, with in the boundaries **North**: 20 Wide Road, **South**: Plot No.10, **East:** Plot No.28 and **West:** Plot No.29 Part, if anybody having objections with regard to title, right, Claim over the above said property Please contact the under Signed, along with relevant documents within 7 days from the date of Publication of this notice, failing which my client proceed with sale transaction there after no claims will be entered.

Sd/- **MALLADI SURYA PRAKASH**
Advocate,
H.No.6-257/A, Sunshine Colony, Dammaiguda Keesara Mandal, Medchal Malkajgiri District, 500083, Telangana.
Cell: 93933 55383

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT; AT :: MEDCHAL
O.S. No. 20 OF 2026

BETWEEN:-
1. **Maremanda Padmavathi** W/o M. Venkata Ramana Murthy, Aged about: 70 years, Occ: Household,
2. **Maremanda Shantha Jyothi** W/o Late M.V.R.S. Vijay Bhaskar, Aged about: 48 years, Occ: Household,
3. **Maremanda Rishi** S/o Late M.V.R.S. Vijay Bhaskar, Aged about: 21 years, Occ: Student,
4. **Maremanda Satya Ananya** D/o Late M.V.R.S. Vijay Bhaskar, Aged about: 20 yeas, Occ: Student,
All R/o H.No.6-333/2, HMT Road, Manikya Nagar, Near Shivalayam Temple, Chintal, Trimulgherry, Hyderabad.
.....Plaintiffs

AND

1. The Tahsildar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District.
2. All concerned
....Defendants

To
All concerned
....Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit to declare them as legal heirs of Late Maremanda Venkata Rama Sesha Vijay Bhaskar @ M.V.R.S. Vijay Bhaskar and the same is posted on **24-03-2026**, if any person/s having any objection / claims kindly appear either in person or through an Advocate in the above said court at **10-30 A.M.** on the above said date, as otherwise the matter will be decided accordingly.

// By Order of Court //
Sd/
T. NARSIMHA REDDY
K. AJAY KUMAR
ADVOCATES
M/s T.N. REDDY & ASSOCIATES
H.No.42-593/2/1, Plot No.1 Part, Road No.3, Green Hills Colony, Moula-ali, Hyderabad - 040

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S. No. 451 of 2025
Between:
Sri. M. Satya Narayana ...Plaintiff
AND
Sri. K. [illegible] S/o Late K. [illegible] [illegible] ...Defendant No.2
The above named Plaintiff has filed the above suit for Recovery of amount, before this Hon'ble court against you and another.
Please take notice that the above suit is posted on Date 11-03-2026 at 10-30 a.m. before this Hon'ble court for your appearance either in person or through your Advocate along with supporting documents if any, failing which the matter will be heard and decided according to law.
BY ORDER OF THE COURT
Sd/- S. KAMALAKAR
Advocate
[illegible] No.37, 1st Floor, Green Park, Sudhira, Hyderabad-500061

NOTICE
IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI AT KUSHAIGUDA
O.S.No. 67 of 2026
Between:
Bathi Vijay Laxmi & others ...Plaintiffs
AND
The Tahsildar Mandal Revenue Office, Malkajgiri Mandal, Neredmet, Medchal-Malkajgiri Dist. T.S. & another ...Defendants
To
All concerned
Please take notice that the above named plaintiffs filed the above suit for Declaration of Legal heir of Late Bathi [illegible] S/o. Bathi Nagabhushanam who was expired leaving behind the plaintiffs as legal heirs. If any person or persons having claim or objection shall appear before the court either personally are through their Advocate at 10-30 AM on 10-03-2026, by the order of the Hon'ble Court or else, the matter will be decided ex-parte.
BY ORDER OF THE COURT
R. VIJAYA BHASKAR
ADVOCATE
Mobile: [illegible]

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE, MALKAJGIRI DIST. UPPAL AT MEDIPALLY
SUMMARY SUIT NO. [illegible] OF 2024
UNDER ORDER XXXVII OF CPC 1908
BETWEEN:
GANNA MAHENDER, S/o MALLESHAM, Aged about [illegible] years, Occ: PVT JOB, R/o H.No.[illegible], GAYATRI HILLS, ROAD NO.2, Opp to Boddhaka Gangaiah Gardens, Medipally (M), M.M.Dist. ...Plaintiff
AND
NAKKA HARI, S/o [illegible] Vasudeva Rao, Aged About [illegible] Years, Occ: Business, R/o Flat No. [illegible], [illegible] Nagar, Hyderabad-18 ...Defendant
NOTICE
It is hereby informed that the above named Plaintiffs filed the above Suit for [illegible] recovery against the above mentioned defendant. Please take notice that the above suit is posted to 30-04-2026 and any person/s having any objection shall attend before the Hon'ble court on 30-04-2026 at 10.30 A.M. either in person or through an Advocate failing which the matter will be decided as per law in their absence.
(BY ORDER OF THE COURT)
M. RANGA SWAMY
CH. [illegible]
ADVOCATES
Counsel for Plaintiffs
Cell: [illegible]
[illegible], DWARAKA NAGAR

చర్లపల్లి పారిశ్రామికవాడలో మూడు రోజులు ఎమ్ఎస్ఎమ్ఎ ఎగ్జిబిషన్

-ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల ఉత్పత్తుల ప్రదర్శణ : సీఐఎ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

విలేకరుల సమావేశంలో ఎక్స్పో పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం.

కుషాయిగూడ,మార్చ్ 6, ప్రభాతవార్త : చర్లపల్లి పారిశ్రామికవాడలోని సిఐఎ అడిటోరియంలో చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్వర్యంలో మార్చి 9వ తేది సోమవారం నుంచి 11వ తేది వరకు ఎమ్ఎస్ఎమ్ఎ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సిఐఎ భవనంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే ఎగ్జిబిషన్ లో 115 స్టాల్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పలు ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు చర్లపల్లి పారిశ్రామికవాడలోని ఎన్నో కంపనీలు తమ పారిశ్రామిక ఉత్పత్తులను ప్రదర్శిస్తారని తెలిపారు. చిన్న తరహా పరిశ్రమలకు తమ ఉత్పత్తుల విక్రయంతో పాటు మార్కెటింగ్, బ్యాంక్ రుణాలు వంటి అన్ని అంశాల అవగాహనకు ఈ ఎగ్జిబిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిదిగా హజరై ఎగ్జిబిషన్ ను ప్రారంభిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాక్షులు, వై.సుధాకర్ రెడ్డి , కార్యదర్శి పిఎస్ మోహన్, సంయుక్త కార్యదర్శి గంగాధర్ బాబు, కోశాధికారి మల్లికార్జున్ రెడ్డి,కమిటి సభ్యులు అవినాష్, వీర మోహన్ రావు, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి : మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్

యుకెజి, ఐదవ తరగతి విద్యార్థులకు పట్టాలను అందజేస్తున్న పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్, డైరెక్టర్ కామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రియాసింగ్ తదితరులు.

మలక్ పేట, మార్చి 6, ప్రభాతవార్త: విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాడానికి కృషి చేస్తున్నామని కృష్ణవేణి విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్, డైరెక్టర్ కామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రియాసింగ్ లు పేర్కొన్నారు. మూసారాంబాగ్ ఈస్ట్ ప్రశాంత్ నగర్ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుకెజి, ఐదవ తరగతి విద్యార్థులకు వారు పట్టాలను అందజేసి విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఆధునిక పద్ధతిలో, అత్యుత్తమ ఉపాధ్యాయ బృందంతో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధను చూపిస్తూ పాఠ్యాంశాలను బోధిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి : ఎమ్మెల్యే బలాల

లబ్ధిదారులకు బ్యాటరీ ఆటోలను అందజేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

మలక్ పేట, మార్చి 6, ప్రభాతవార్త: యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి కృషి చేస్తున్నామని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. సాలార్ ఆటో పథకంలో భాగంగా 6 మంది లబ్ధిదారులకు బ్యాటరీ ఆటోలను ఎమ్మెల్యే అహ్మద్ బలాల అందజేసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ నిరుద్యోగ యువత అభివృద్ధి చెందాడానికి తమ వంతు సహాయ, సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

డిఫెన్స్ కాలనీ సొసైటీలో రూ.13 కోట్ల అక్రమాల ఆరోపణలు

నేడు డిసిఓ కార్యాలయం లో విచారణ....

నేరేడ్‌మెట్, మార్చి 6,ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లా పరిధిలోని డిఫెన్స్ కాలనీ సొసైటీలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై విచారణకు రంగం సిద్ధమైంది. సొసైటీ నిర్వహణలో అవకతవకల వల్ల సుమారు రూ.13 కోట్ల నష్టం వాటిల్లిందని మాజీ సైనికులు, సభ్యులు ఆరోపిస్తున్నారు.జిల్లా సహకార అధికారి (డీసీఓ) జారీ చేసిన నోటీసులో ఐ. రాజారావును అర్హత లేని సభ్యుడిగా పేర్కొనడంతో పాటు డి. నాగేశ్వరరావును సెక్షన్-52 విచారణ పూర్తయ్యే వరకు పదవి నుంచి తప్పించాలని సూచించినట్లు తెలిపారు. అయినప్పటికీ అధ్యక్షుడు, కార్యదర్శి కలిసి యూనియన్ బ్యాంక్ ఖాతా నుంచి సుమారు రూ.2 లక్షలు అనధికారికంగా ఉపసంహరించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.కమ్యూనిటీ హాల్ అద్దెల పేరుతో డబ్బులు అక్రమంగా వసూలు చేయడం, 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఖాతాలను ఇప్పటివరకు ఆడిట్ చేయకపోవడం వంటి అంశాలపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సొసైటీకి చెందని వ్యక్తులకు ప్లాట్లు కేటాయించడం వల్ల సుమారు రూ.13 కోట్ల నష్టం జరిగినట్లు వారు పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై గౌరవ హైకోర్టు ఆదేశాల అమలులో భాగంగా డీసీఓ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణ జరగనుంది. సహకార శాఖ అధికారి వి. నాగలింగాచారి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. నోటీసులు స్వీకరించేందుకు కొంతమంది సభ్యులు నిరాకరిస్తున్నట్లు సమాచారం.

సైదాబాద్‌లో రూపుదిద్దుకుంటున్న శ్రీ హనుమాన్ భవ్య మందిరం

ఆంజనేయ స్వామి

కొనసాగుతున్న దేవాలయ నిర్మాణ పనులు

- 17వ శతాబ్ధానికి చెందిన దేవాలయం
- కోర్టు తీర్పుతో వేగంగా కొనసాగుతున్న పునఃనిర్మాణ పనులు

సైదాబాద్, మార్చి 6 ప్రభాతవార్త: దాదాపు నాలుగు వందల సంవత్సరాల చరిత్ర కలిగి ఉండి అక్కన్న మాదన్నల కాలనికి చెందిన సైదాబాద్‌లోని శ్రీ హనుమాన్ దేవాలయం పునఃనిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. త్వరలోనే భవ్య మందిరం నిర్మాణం కానుంది. 17వ శతాబ్దానికి చెందిన దేవాలయంగా చెప్పబడుతున్న ఈ హనుమాన్ మందిరం చాలా కాలంగా కోర్టు కేసుల్లో చిక్కుకుని అభివృద్ధికి నోచుకోలేదు. అప్పట్లో నిర్మించిన దేవాలయం శిథిలావస్థకు చేరినప్పటికీ కోర్టు కేసులతో దేవాలయ అభివృద్ధి సాధ్యం కాలేదు. అయితే గత ఏడాది డిసెంబరులో హైకోర్టు డివిజన్ బెంచ్ 2800 గజాల స్థలం పూర్తిగా హనుమాన్ దేవాలయానిదే అని తీర్పు ఇచ్చింది. దీంతో స్థానిక మాజీ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ భర్త కొత్తకాపు రవీందర్‌రెడ్డి చొరవ తీసుకోవడంతో నూతనంగా దేవాలయ పునః నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

ఋషులు, భక్తులు సేదతీరుతూ..

శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్లే భక్తులతో పాటు ఇతర పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్లే ఋషులు, సాధువులు తమ ప్రయాణ మార్గంలో సైదాబాద్‌లోని ఈ హనుమాన్ మందిరం వద్ద సేదదీరేవారు. అప్పట్లో ఈ ప్రాంతం మొత్తం చెట్లతో అడవిలా ఉండడంతో ఇక్కడి చెట్ల కింద మరియు ధర్మసత్రాల్లో బసచేసేవారు. కాలకృత్యాలు, స్నానజపాదులు పూర్తయిన తర్వాత ఇక్కడి ఆంజనేయుడిని సేవించి తిరిగి తమ ప్రయాణాన్ని కొనసాగించే వారు.

1959లో దేవాదాయ శాఖ ఆధీనంలోకి....

1670 కాలం నాటిదిని స్థానికులు పేర్కొంటున్న ఈ దేవాలయం మొదట్లో బ్రహ్మచారి అనే వ్యక్తి నిర్వాహణలో ఉండేది. అయితే బ్రహ్మచారి మరణం తర్వాత కాల క్రమంలో 1959లో దేవాదాయ శాఖ ఆధీనంలోకి వెళ్లింది. అప్పటి నుండి దేవాదాయ శాఖ ఆధీనంలోనే ఉంది.

శంకుచక్రాలు..నాగులమ్మ దేవాలయం....

హనుమాన్ దేవాలయ ఆవరణలో పురాతనమైన నాగులమ్మ దేవాలయం ఉంది. హనుమాన్ దేవాలయానికి నాలుగు వైపులా శంకుచక్రాలు కలిగిన రాళ్లు ఉండేవని, అయితే ఇప్పుడు వాటిలో ఒకటిరెండు మాత్రమే మిగిలి ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. హనుమాన్ విగ్రహం ఎదురుగా అప్పటి పానవట్టం కలిగిన శివలింగం, నంది ఉన్నాయి.

అభివృద్ధి పథంలో హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ : చైర్మన్ చెకోలేకర్ లక్ష్మి

మార్కెట్ లో నూతనంగా నిర్మించిన టాయిలెట్ బ్లాక్ ను ప్రారంభిస్తున్న చైర్మన్ చెకోలేకర్ లక్ష్మి, చిత్రంలో వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, ఇంచార్జ్ ఎస్జీఎస్ చిలక నర్సింహారెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, డైరెక్టర్లు తదితరులు

మలక్ పేట, మార్చి 6, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ, సహకారాలతో హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కెట్లు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నాయని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకోలేకర్ లక్ష్మి, వైస్ ఛైర్మెన్ కోట్ల శ్రీనివాస్ లు పేర్కొన్నారు. మలక్పేట మహబూబ్ మాంసం మార్కెట్లో రూ 16 లక్షలతో నూతనంగా నిర్మించిన టాయిలెట్ బ్లాక్ ను చైర్మన్ చెకొలేకర్ లక్ష్మి, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, ఇన్చార్జ్ ఎస్జీఎస్ చిలక నర్సింహారెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చెకొలెకార్ శ్రీనివాస్, డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కెట్లలో మౌలిక సదుపాయాలను కల్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మార్కెట్లో రైతుల సౌకర్యార్థం నూతన టాయిలెట్ బ్లాక్ ను నిర్మించడం జరిగిందని తెలిపారు. బిఒటి పద్ధతిలో 15 సంవత్సరాలపాటు కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని వివరించారు. మార్కెట్లలోని యార్డ్‌లలో అంతర్గత రహదారుల మరమ్మతులు చేయడంతో పాటు నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్లు తదితర అభివృద్ధి పనులను చేపట్టనునట్లు తెలిపారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు చల్లని త్రాగు నీటి (కూల్ వాటర్) సరఫరా చేయడానికి చలివేంద్రాలను ఏర్పాట్లు చేయానున్నట్లు వివరించారు. హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని అన్ని మార్కెట్లను ఆధునీకరించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి సరైన మద్దతు ధరను అందించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోట్లా శ్రీనివాస్, ఇంచార్జ్ ఎస్జిఎస్ చిలక నరసింహారెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చెకొలేకర్ శ్రీనివాస్, కమిటీ సభ్యులు నేలపాటి రామారావు, పన్నాల రాజేందర్ రెడ్డి, మహ్మద్ షకీల్, ఎస్ .యు. ప్రత్యూష, బుద్ధ సత్యనారాయణ, మ్రాత్ సుల్తానా, పాశం అశోక్ గౌడ్, కనకాల శివాజీ, పి. కిషన్ సింగ్. ఎం. సాయిరాం, దుగ్గు జగదీష్, మాదారం కృష్ణ, అధికారులు పుష్ప, మాధురి, సూపర్వైజర్ పవన్, నాయకులు మహేష్, రాహుల్ సింగ్ పాల్గొన్నారు.

వేం నరేందర్‌రెడ్డికి సన్మానం


వేం నరేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, మార్చి 6 ప్రభాతవార్త: రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నిక కానున్న వేం నరేందర్‌రెడ్డిని మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన ఎఐసిసి విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా సిఎం రేవంత్‌రెడ్డి నియమించిన నరేందర్‌రెడ్డి ఈ సారి రాష్ట్రం తరపున రాజ్యసభ సభ్యునిగా ఖరారై ఇక లాంఛనంగా ఎన్నిక కావడం పట్ల రాఘవేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి నివాసానికి తరలివెళ్ళిన ఆయన అక్కడ శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకుడిని రాజ్యసభ పదవికి ఎంపిక చేయడం ద్వారా సరైన గుర్తింపునిచ్చినట్లైందని అన్నారు. వేం నరేందర్‌రెడ్డి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఒక్కరూ స్వాగతించాలని రాఘవేందర్‌రెడ్డి కోరారు.

జిహెచ్ఎంలో విలీనమైన ప్రాంతాల్లో ఇంటి పన్నుల తగ్గింపుకు కృషి

మంత్రి పొన్నం దృష్టికి తీసుకెళ్ళానన్న కెఎల్ఆర్

సరూర్‌నగర్, మార్చి 6 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనమై జిహెచ్ఎంసి కొత్త డివిజన్లుగా ఏర్పడిన రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం నియోజకవర్గానికి సంబంధించిన మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు, జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీల్లో అధికంగా ఉన్న ఇంటి పన్నులను తగ్గించే విషయమై హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళినట్లు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో కంటే ఇక్కడి ప్రాంతాల్లో ఎక్కువగా ఇంటి పన్నులు ఉండడం వల్ల స్థానిక ప్రజలపై ఆర్థిక భారంతో వారు ఇబ్బందులు పడుతున్న సంగతి తన దృష్టిలో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గతంలోనే ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళానని ఆయన వెల్లడించారు. అయితే తాజాగా హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నంతో కూడా మాట్లాడి ఇక్కడి ఇంటి పన్నులను సవరించాలని కోరినట్లు కెఎల్ఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మాదిరిగానే ఇక్కడ కూడా పన్నుల విధింపు విధానం ఉండాలని తాను కోరారని తెలిపారు. అయితే తన వినతికి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారని ఆయన వెల్లడించారు.

దేశాభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర

మహిళలను సన్మానిస్తున్న పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, మార్చి 6 ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాల్లో భాగంగా శుక్రవారం కొత్తపేట డివిజన్ కమర్షియల్‌టాక్స్‌కాలనీ కమ్యూనిటీహాల్‌లో జిల్లా కౌన్సిల్ మెంబర్ కాట విజయగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ సతీసమేతంగా హాజరై మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ మహిళలు కుటుంబంలో పాటు దేశాభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని, మహిళ తల్లి, అక్క, చెల్లి, గురువు వంటి ఎన్నో బాధ్యతలను నిర్వర్తిస్తూ సమాజాన్ని ముందుకు నడిపిస్తుందన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ వంటి కార్యక్రమాలలో మహిళలు తమ ధైర్యం, సేవాభావం, నాయకత్వాన్ని చూపించారని గుర్తు చేశారు. దేశ రక్షణలో, సేవా కార్యక్రమాలు, వివిధ రంగాలలో మహిళలు ముందుండి పని చేస్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుందర్‌నారాయణ, ఉపేందర్‌సింగ్, గట్టు మహేష్‌కుమార్, మహిళలు పాల్గొన్నారు.

వేసవిలో దాహార్తిని తీర్చేందుకు సహకారం : జెల్లి మోహన్


చిలుకానగర్‌లో పంపు బోరును పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నేత జెల్లి మోహన్ తదితరులు

ఉప్పల్, మార్చి 6 ప్రభాతవార్త : చిలుకానగర్‌లో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు పాడైన బోరును రిపేరు చేయించినట్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జెల్లి మోహన్ తెలిపారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని ఆధ్వర్యంలో మహిళా భవన్ రహదారి బోరు పంపు కొద్ది నెలలుగా పనిచేయడం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన వెంటనే స్పం దించి బోరు మరమ్మతులు చేయించారు. స్థానికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉం టుందన్నారు. ఈ సందర్భంగా జెల్లి మోహన్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు మాస శేఖర్, ధనుంజయ్‌చారి బాలయ్య, జల్లి భరత్ ,నందు, ఫారినా బేగం తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ సర్కిల్ అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం

-సంపు మోటార్ పాడై రెండు వారాలవుతున్నా పట్టించుకోని వైనం
-అల్మాస్‌గూడ కాలనీల్లో తీవ్రమైన నీటి ఎద్దడి
-మంచి నీటి కోసం అల్లాడుతున్న ఎనిమిది కాలనీల ప్రజలు
-మోటారు రిపేరు చేయడంలో తాత్సార్యం చేస్తున్న అధికారులు

అల్మాస్‌గూడ సంపులోని వాటర్ లిఫ్టింగ్ మోటారు పాడవ్వడంతో గత రెండు వారాలుగా నిండని వివిధ కాలనీలకు మంచి నీటిని సరఫరా చేసే షిరిడీనగర్ ఓవర్ హెడ్ ట్యాంకు

సరూర్‌నగర్, మార్చి 6 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమై బడంగ్‌పేట్ సర్కిల్‌గా మారినా ఇక్కడి అధికారుల పని తీరులో మాత్రం ఏ మాత్రం మార్పు రావడం లేదు. ప్రజా సమస్యల పరిష్కారంలో గతంలో మాదిరిగానే నిర్లక్ష్య ధోరణిలోనే ఇక్కడి అధికారులు ఉన్నారు. కాసుల వేటపై చూపిస్తున్న శ్రద్ధ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై చూపించడం లేదనే విమర్శలు బడంగ్‌పేట్ సర్కిల్ అధికారులపై వెల్లువెత్తుతున్నాయి. ప్రజల దాహార్తిని తీర్చే సంపుల మోటార్లు చెడిపోయిన మంచి నీటి సరఫరా సమస్యలు తలెత్తి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఇక్కడి అధికారులు పట్టించుకోక నిర్లక్ష్యం వహిస్తుండడం వారి పని తీరుకు పరాకాష్టగా నిలుస్తున్నది. బడంగ్‌పేట్ సర్కిల్‌కు సమీపంలో ఉన్న ప్రాంతాల్లో కూడా సమస్యలు గాలికి వదలడం వారి పని తీరుకు అద్దం పడుతున్నది. ఒక వైపు స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక సమీక్షలు నిర్వహించి ఎండాకాలంలో ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మార్గదర్శనం చేస్తున్నా బడంగ్‌పేట్ సర్కిల్ అధికారులు మాత్రం పెడచెవున పెడుతున్నట్లు ఇక్కడ పరిష్కారం కాని సమస్యలు పరిశీలిస్తే అవగతమవుతుంది. సర్కిల్‌లోని అల్మాస్‌గూడ వార్డు ఆఫీస్ సమీపంలో ఉన్న భూగర్భ సంపులోని మంచినీటిని లిఫ్ట్ చేసే మోటార్ పాడై పోయి రెండు వారాలు గడుస్తున్నా పట్టించుకునే అధికారులు లేకపోవడం వివిధ కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక సంపు నుండి మోటార్ ద్వారా లిఫ్ట్ అయిన నీరు అల్మాస్‌గూడ మధురాపురి కాలనీలోని ఓవర్‌హెడ్ ట్యాంకును నింపి అక్కడి నుండి గ్రావిటీ ద్వారా మధురాపురి, షిర్డీనగర్, కాకతీయనగర్, న్యూమధురాపురి, అమరావతి తదితర కాలనీలకు సరఫరా చేస్తుంటారు. అయితే రెండు వారాల క్రితం సంపులోని నీటిని తోడే మోటారు పాడవ్వడంతో ఈ విషయాన్ని స్థానికులు సాహెబ్‌నగర్‌లోని వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ మేరకు స్పందించిన అక్కడి అధికారి సిబ్బందిని పంపి మోటార్ పాడైన విషయాన్ని తెలుసుకొని రిపేర్ చేయాల్సిందిగా బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయానికి లెటర్ పంపారు. అయితే ఏ మాత్రం పట్టించుకోని ఇక్కడి అధికారుల వల్ల మోటార్ రిపేర్ కావడం లేదు. రోజులు గడుస్తున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో గత పద్నాలుగు రోజులుగా ఆయా కాలనీలో ప్రజలు నీటి కోసం ఇక్కట్లు పడుతున్నారు. బోర్లు ఉన్న వారు సర్దుకుపోతుండగా లేని వారు వ్యయ ప్రయాసలకోర్చి ట్యాంకర్లను తెప్పించుకుంటున్నారు. బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో ఎప్పుడు చూసినా అధికారులు ఫైల్స్ చూడడం.. సంతకాలు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంలో చూపడం లేదనడానికి అల్మాస్‌గూడలో గత రెండు వారాలుగా ఉన్న మంచి నీటి సమస్యను పరిశీలిస్తే అర్థమవుతున్నది. శంషాబాద్ జోన్‌కు సమర్థవంతమైన అధికారి ఉన్నా ఈ జోన్ పరిధి కిందకు వచ్చే ఈ బడంగ్‌పేట్ సర్కిల్‌లో మాత్రం అధికారుల ఉదాసీనత, వైఫల్యాలు, నిర్లక్ష్యం ప్రజలకు ఇబ్బందికంగా మారిందనడంలో సందేహం లేదు.

చిలుకానగర్‌లో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు


చిలుకానగర్‌లో మహిళలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, గుడి మధుసూధన్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 6 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా చిలుకానగర్‌లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గుడి మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పలువురు మహిళలకు టిఫిన్ బాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.మహిళలు ఆర్థికంగా, సామాజికంగా రాణించాలని, వారికి తగు చేయూత అందిస్తామని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కోసం బిఆర్ఎస్ నేత గుడి మధుసూధన్‌రెడ్డి వివిధ కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమన్నారు. బిఆర్ఎస్ నేత గుడి మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వారికి తగు చేయూత అందిస్తాన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నేతలు అనసూయ, సుభద్ర, అందాలు, లక్ష్మీ, సత్యవతి, సువర్ణ, రేణుక, ఉమా, మౌనిక, చంద్రకళ, అంజలి, శారద, ప్రేమలత, సరిత, వెంకటమ్మ, హసీనాబేగం,సావిత్రి పలువురు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

ప్రతి కాలనీలో బస్తీబాట : పరమేశ్వర్ రెడ్డి


సమస్యను తెలుసుకుంటున్న పరమేశ్వర్ రెడ్డి

నాచారం, మార్చి 6 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించే లక్ష్యంతో బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మల్లాపూర్ ఉమ్మడి డివిజన్, శక్తిసాయి నగర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీ, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ, చండియా నగర్ తదితర కాలనీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లోని ప్రజలను కలుసుకుని వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.కాలనీవాసులు తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, స్ట్రీట్ లైట్ల లోపం, రోడ్ల దుస్థితి వంటి పలు మౌలిక సమస్యలను పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారాం రెడ్డి, నెమలి అనిల్ కుమార్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కప్పర సాయి కిరణ్ గౌడ్, ఎస్‌వీ కిట్టు, బెల్లం గట్టయ్య, దంతురి రాజు, శ్రీకాంత్ రెడ్డి, మక్తల బాలరాజ్, కోయగూర బాలరాజ్, సురేష్, బెల్లం శ్రీను, జెమిలా బేగం, మధుసూదన్ రెడ్డి, సద్గుణ, జానీ భాయ్, పార్వతాలు, శ్రీనివాస్, రాజేష్, ఫిరోజ్, శైలజ, విజయ్ చారి, ఉపేందర్, సాయి టిల్లు, సాయి జయంత్ మణి తది తర నాయకులు, కార్యకర్తలు మరియు బ్రహ్మపురి కాలనీ, జేఎన్‌యూఆర్ఎం నగర్, చండియా నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం

వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 6 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఉప్పల్ ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఉప్పల్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సౌశీల్యారాణి ఆదేశాల మేరకు పలువురు మహిళలు, చిన్నారులు, స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించాలని సూచించారు.ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వైద్య సేవలు అందిస్తారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ సౌశీల్యారాణి మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం గైనకాలజిస్టు, ఆర్థో, అప్తమాలజి, పెడియాటిషన్, దంత పరీక్షలు, జనరల్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సుమారు 261 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

హోమియోపతి ఆసుపత్రిలో శ్రమదానం

హోమియోపతి ఆసుపత్రిలో శ్రమదానం చేస్తున్న ప్రిన్సిపల్ డా.లింగరాజు, డా.నోమ్య, డా.దాసరి పార్థసారధి తదితరులు

రామంతాపూర్, మార్చి 6 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రిలో ప్రిన్సిపల్ డా.లింగరాజు ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పభుత్వ హోమియో ఆసుపత్రిలో పరిసరాలను శుభ్రం చేయడం తోపాటు, శ్రమదానం చెశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హోమియో కళాశాల ప్రిన్సిపాల్, అడిషనల్ డైరెక్టర్ డా.లింగరాజు, సూపరింటెండెంట్ డా.నోమ్య, డిప్యూటి సూపరింటెండెంట్ డా. దాసరి పార్థసారదిజ,డా. వినోద్,డా.గీతారాణి, నర్సింగ్ సిబ్బంది, పిజి విద్యార్థులు మరియు ఇంటర్న్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.లింగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక మరియు ఆదేశానుసారం 99 రోజులు హోమియో వైద్య కళాశాల మరియు ఆసుపత్రిలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.

ఘనంగా శ్రీ సత్యనారాయణస్వామి రథోత్సవం వేడుకలు

శ్రీ సత్యనారాయణస్వామి రథోత్సవంలో పాల్గొన్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

రామంతాపూర్, మార్చి 6 ప్రభాతవార్త : రామంతాపూర్ ఇందిరానగర్‌లోని శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవాల సందర్భంగా గురువారం రాత్రి ఆలయంలో రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి రదజోత్సవ వేడుకలు భక్తజన సందోహం మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం పులకించిపోయింది. స్వామి వారిని పురవీధుల మీదుగా ఊరేగించారు. కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి కె.విజయభారతి, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ ట్రస్టీ కోట్ల నరసింహారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఎస్.శంకర్, ప్రధాన అర్చకులు తిరుపతాచార్య, శేషాచార్య, నరసింహాచార్య పలువురు భక్తులు, కాంగ్రెస్ పార్టీ నేతలు వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఎం.డి.రఫీక్, ఉపేందర్‌రెడ్డి, తౌఫిక్, పాల్గొన్నారు.

వార్షిక బ్రహ్మోత్సవాలకు కైంకర్యముకు రూ.50వేలు వితరణ

దేవాలయం ప్రతినిధులకు చెక్కు అందజేస్తున్న చిలుకా ఉపేందర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మార్చి 6 ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్ పరిధిలోని శ్రీరామకృష్ణాపురం శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయం, శ్రీదుర్గా మల్లిఖార్జున, గణపతి, సుబ్రహ్మణ్య, నవగ్రహ దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఈనెల 10వ తేదీ మంగళవారం వరకు పాంచాహ్నిక దీక్ష పూర్వక వార్షిక బ్రహ్మోత్సవములో భాగంగా స్వామి వార్ల కైంకర్యముకు రూ.51వేలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిలుక మధురఉపేందర్‌రెడ్డి శుక్రవారం దేవాలయం కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అడగగానే మా దేవాలయ సముదాయానికి విరాళాన్ని అందజేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. దేవాలయ అభివృద్ధికి సహకరించడం వారి సేవా గుణానికి తర్కాణమని అమ్మవారి ఆశీస్సులు అండగా ఉండాలని, జీవితంలో ఉన్నత విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఛైర్మన్ తలాటి రమేష్‌నేత, డైరెక్టర్స్ దుర్గప్రసాద్, సాయికుమార్, మాలే శ్రీమన్నారాయణ,మంచుకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

ఎల్.బి.నగర్, మార్చి 6 ప్రభాతవార్త: శ్రీరామకృష్ణపురంలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి వారి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం వేద బ్రాహ్మణుల మంత్రో చ్ఛరణ మధ్య భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్స వాలలో భాగంగా శుక్రవారం యాగశాల ప్రవేశం, మూలవి రాట్లకు క్షీరాభిషేకం తదితర కార్యక్రమాలతో ప్రారంభిం చారు. బ్రహ్మోత్సవాన్ని తిలగించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈవో కే.ఉమారాణి, డైరెక్టర్లు బి.మహేందర్,ఎస్.దుర్గాప్రసాద్, ఏ.సాయికుమార్, కె.శ్యాం సుందర్రావు, మంచుకొండ శ్రీనివాస్‌గుప్తా, ఎం.శ్రీమన్నారాయణ, విజయలక్ష్మి సుబ్ర హ్మణ్యం, వై.అన్నపూర్ణ, జగిని ఉమామహేశ్వరి, సుజాత, బి.వెంకటేశ్వర్లు పి.శ్రీనివాస్‌గుప్తా, అర్చకులు డి.లక్ష్మణాచార్యులు పాల్గొన్నారు.